



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 315, పేజీలు - 08

ఆదివారం, ఏప్రిల్ 6, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati





## ఆ వీడియోలపై విచారణకు
# కోర్టును ఆశ్రయిద్దాం

### కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై రేవంత్ రెడ్డి సమీక్ష

- ఏఐ వీడియోలు సృష్టించడాన్ని తీవ్రంగా పరిగణించిన రేవంత్ రెడ్డి
- దీనిపై విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశానిర్దేశనం
- 25 ఏళ్లలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించినా పర్యావరణ వివాదం రాలేదన్న అధికారులు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కంచ గచ్చిబౌలి భూముల వివాదం జాతీయస్థాయికి వెళ్లి ప్రభుత్వం అప్రతిష్టపాలు అవడానికి ఫేక్ ప్రచారమే కారణమని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్‌లో ఇలాంటి ప్రచారం జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏఐ జనరేటెడ్ వీడియోలు ఫొటోలతో ఇంతటి వివాదానికి కారణయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు విషయం తెలుసుకోకుండా చాలా మంది సెలబ్రిటీలు కూడా దీన్ని నమ్మారని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్‌వర్క్ కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

2లో..



# ఆయుధాలు వీడండి

### - మావోయిస్టులకు అమిత్ షా పిలుపు



**ఛత్తీస్‌గఢ్ (ప్రశ్న న్యూస్)** మావోయిస్టులు లొంగిపోయేలా చేసే గ్రామాలకు కోటి రూపాయల అభివృద్ధి నిధులు ఇవ్వనున్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. 2రోజుల పర్యటనలో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లో పర్యటిస్తున్న ఆయన, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బస్తర్ పాండుమ్ ముగింపు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. అనంతరం ప్రసంగించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఈ ప్రాంతంలో గిరిజనుల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరని అన్నారు. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని అమిత్ షా పిలుపునిచ్చారు. లొంగిపోయేవారు సాధారణ జీవితం గడపవచ్చని హామీ ఇచ్చారు. లేకుంటే ఉద్యమంలో మిగిలిపోయిన అతి కొద్దిమందిని త్వరలోనే భద్రతాదళాలు పట్టుకుంటాయని హెచ్చరించారు. ఆయుధాలతో గిరిజనుల అభివృద్ధిని అడ్డుకోవద్దని మావోయిస్టులకు హితవు పలికారు. మార్చి 2026 నాటికి నక్సల్ ముప్పును నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అమిత్ షా పునురుద్ఘాటించారు.

2లో..

## హెచ్‌సీయూ వ్యవహారం ప్రభుత్వం గుణపాఠంగా తీసుకోవాలి

- హెచ్‌సీయూ వ్యవహారంలో ప్రభుత్వం తీరు సరైనది కాదన్న కేసీఆర్
- హెచ్‌సీయూ అంశం ద్వారా రాష్ట్ర ప్రతిష్ఠను దిగజార్చారని ఆగ్రహం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పందించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి సరైంది కాదని అన్నార. ఈ సందర్భంగా హెచ్‌సీయూ విద్యార్థులు, వారికి అండగా నిలిచిన పార్టీలకు కేసీఆర్ అభినందనలు తెలిపారు. హెచ్‌సీయూ ఉదంతాన్ని ప్రభుత్వం గుణపాఠంగా తీసుకోవాలని కేసీఆర్ హితవు

2లో..

## ఇప్పుడు జనాభా పెరగడం
# చాలా అవసరం

- నందిగామ నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటన
- అప్పట్లో కుటుంబ నియంత్రణ పాటించమన్నామని వెల్లడి
- ఇప్పుడు జనాభా వృద్ధి ఎంతో ముఖ్యమైన అంశం అని వివరణ
- లేకపోతే, రాబోయే రోజుల్లో వృద్ధుల సంఖ్య పెరిగిపోతుందని ఆందోళన

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఈ మధ్య ఏపీలో జనాభా తగ్గుదలపై తరచూ ఆందోళన వ్యక్తం చేస్తున్న సీఎం చంద్రబాబు జనాభా పెరగాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తున్నారు. ముఖ్యంగా ఇద్దరు పిల్లలకే పరిమితం కావొద్దంటూ పదే పదే చెప్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో జరిగిన బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు అనంతరం ప్రజావేదికలో మాట్లాడారు. మరోసారి జనాభా పెరగాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు. అంతే కాదు దీనికి డెడ్ లైన్ కూడా ఇచ్చారు. 2035 నాటికి ఏపీలో జనాభా పెరగకపోతే ఊరిలో పిల్లలు ఉండరని, ముసలి వాళ్ళే ఉంటారని చంద్రబాబు హెచ్చరించారు. ఆ తర్వాత ఊర్లు కూడా ఉండవన్నారు. అందరూ చనిపోతే ఊర్లు ఏం ఉంటాయిని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. కాబట్టి ప్రజలు జనాభా పెరుగుదలపై దృష్టిసారించాలని పిలుపునిచ్చారు. పీ4 కార్యక్రమంలో

2లో..



## బియ్యానికి మోదీ ప్రభుత్వమే
# డబ్బులు ఇస్తోంది

- కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చెప్పినా అవి మోదీ బియ్యమేనని వ్యాఖ్య
- రేవంత్ రెడ్డి ఫొటో పెట్టుకుంటే అభ్యంతరం లేదన్న బండి సంజయ్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సన్న బియ్యం పంపిణీకి కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తుంటే, ఇక్కడ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటాలను చింపడం దారుణమని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తోన్న బియ్యానికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వమే నిధులను అందజేస్తోందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం

2లో..



## చంద్రబాబు పిలుపుతో
# పీ4కి అనూహ్య స్పందన

**- ముందుకువచ్చిన ప్రసాద్ సీడ్స్ అధినేత**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించిన 'పీ4' కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. పేదలకు సహాయం చేసేందుకు సంపన్నులు, పారిశ్రామికవేత్తలు ముందువస్తున్నారు. ఈ క్రమంలో, చంద్రబాబు పీ4 పిలుపును అందుకుని గుంటూరు జిల్లాకు చెందిన ఒక పారిశ్రామికవేత్త తన సొంత నిధులతో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించడానికి ముందుకు వచ్చారు. కాకమాను మండలంలోని రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొమ్మమూరు కాలువ ద్వారా నీటి సౌకర్యం ఉన్నప్పటికీ, చివరి భూములకు నీరు చేరడం లేదు. ఈ ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మిస్తే రైతుల కష్టాలు తీరుతాయని భావించిన

2లో..

# సీఎస్ వీఆర్ఎస్..?

### - సీఎస్ పదవికి రాజీనామా?
### - ఆర్టీఐ ప్రధాన కమిషనర్ గా శాంతి కుమారి.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాజీనామా చేసే ఆలోచనలో ఉన్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నెలాఖరుతో శాంతి కుమారి పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఈ వార్తలు ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. మరి శాంతి కుమారి తన పదవీ కాలం ముగిసే సమయానికి ముందుగానే ఎందుకు రాజీనామా చేయనున్నారు.? ఈ పరిణామం వెనుక అసలు కారణమేంటీ.? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అయితే శాంతి కుమారికి రాష్ట్ర సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ పదవిని కట్టబెట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా శాంతి కుమారి రాజీనామా చేస్తే ఆమె స్థానంలో రామకృష్ణారావును కొత్త సీఎస్‌గా నియమించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. 1989 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన శాంతి కుమారి 2023 జనవరి 11 నుంచి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అంతకుముందు సీఎస్‌గా ఉన్న సోమేశ్ కుమార్ ఏపీకి వెళ్లడంతో ఆ స్థానంలో శాంతి కుమారి నియమితులయ్యారు.

2లో..



## మావోయిస్టులకు
# భారీ దెబ్బ

### - 86 మంది నక్సల్స్ లొంగుబాటు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. పెద్ద సంఖ్యలో మావోయిస్టులు మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, పోలీసుల ఎదుట లొంగిపోయారు. భద్రాద్రి కొత్తగూడెం పోలీసుల ఎదుట 86 మంది మావోయిస్టులు ఒకేసారి లొంగిపోయారు. పోలీసు బెటాలియన్ ఆఫీసులో కొత్తగూడెం మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో 86 మావోయిస్టులు లొంగిపోగా వీరిలో 20 మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. ఏసీఎం సభ్యులకు అయితే ఒక్కొక్కరికి రూ.4 లక్షల

2లో..

## జమిలి ఎన్నికలతో దేశ జీడీపీలో
# 1.5 శాతం పెరుగుదల

- వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి జమిలి అమలు చేసే ఆలోచన లేదని స్పష్టీకరణ
- జమిలి నిర్వహిస్తే లక్షల కోట్ల రూపాయలు ఆదా అవుతాయన్న కేంద్ర మంత్రి
- జమిలిపై కొన్ని పార్టీలు అసత్య ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే దేశ జీడీపీలో 1.5 శాతం వృద్ధి కనిపిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి జమిలి ఎన్నికలు ఉంటాయన్న ప్రచారంపై ఆమె స్పందించారు. చెన్నైలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి జమిలి ఎన్నికలు నిర్వహించే ఆలోచన లేదని స్పష్టం చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో దాదాపు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, జమిలి ఎన్నికలు నిర్వహిస్తే ఈ మొత్తం ఆదా అవుతుందని నిర్మలా సీతారామన్ తెలిపారు. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే దేశ ఆర్థిక వ్యవస్థకు రూ. 4.5 లక్షల కోట్లు అందుతాయని అన్నారు. జమిలి ఎన్నికల వల్ల కలిగే ప్రయోజనానికి ఇది ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. కొన్ని పార్టీలు ఈ అంశంపై

2లో..



## ఆ వీడియోలపై విచారణకు కోర్టును ఆశ్రయిద్దాం

సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు."కంచ గచ్చిబౌలిలోని సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో పాతికేళ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్‌బీ, గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ, ప్రైవేటు బిల్డింగ్‌లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్‌లు నిర్మించారు." వాటిని నిర్మించేటప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు సీఎంకి దృష్టికి తీసుకువచ్చారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసంలాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని సమావేశంలో చర్చ జరిగింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లుగా వీడియోలు, ఫొటోలు సృష్టించారని అన్నారు. వీటిని కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయస్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోపు అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్డోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు వివరించారు. వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లైందని అన్నారు. ఏకంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మీర్జా, రవీనా టండన్ లాంటి వాళ్లందరూ ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది.ఈ భూములపై మొట్టమొదటగా ఫేక్ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ జా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలిగించి క్షమాపణలు చెప్పారని గుర్తు చేశారు. కానీ మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు అభిప్రాయపడ్డారు. కంచ గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఇదే తీరుగా ఇండో పాక్, ఇండో చైనా సరిహద్దుల్లాంటి వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని చర్చ జరిగింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్‌ను మించిన మహమ్మారిలాంటివని ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది.సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కంటెంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున కోర్టుకు విజ్ఞప్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏఐ ఫేక్ కంటెంట్ పసిగట్టేలా అవసరమైన అధునాతన ఫోరెన్సిక్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ టూల్స్ సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

## ఆయుధాలు వీడండి

నక్సలైట్లు లొంగిపోవడానికి, మావోయిస్టు రహితంగా ప్రకటించుకోవడానికి సహాయపడే గ్రామాలకు రూ.1 కోటి అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ ఇప్పటికే ప్రకటించారని అమిత్ షా పేర్కొన్నారు. మోదీ పాలనలో ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి గ్రామానికి రూ. 1 కోటి లభిస్తుందని తాను ఆశిస్తున్నానన్నారు. బస్తర్ పాండమ్ పండుగను అమిత్ షా అభినందించారు. వచ్చే ఏడాది జాతీయ స్థాయిలో దీనిని నిర్వహిస్తామని, ప్రారంభోత్సవానికి హాజరు కావాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును అభ్యర్థిస్తానని షా అన్నారు. 1966లో హత్యకు గురైన బస్తర్ రాష్ట్ర నేత ప్రవీర్ చంద్ర భంజ్ డియోకు షా నివాళులర్పించారు. "ప్రవీర్ చంద్ర భంజ్ డియో 'జల్, జంగల్, జమీన్' (నీరు, అడవి, భూమి), గిరిజనుల సంస్కృతి కోసం తన జీవితాన్ని త్యాగం చేశారు. అప్పుడు కాంగ్రెస్ నాయకులు ఆయన ప్రజాదరణను తట్టుకోలేకపోయారు. కుట్ర ద్వారా ఆయన్ని హత్య చేశారు" అని మంత్రి ఆరోపించారు. ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రులు అరుణ్ సావో, విజయ్ శర్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు, దంతేవాడలోని మా దంతేశ్వరి ఆలయంలో అమిత్ షా ప్రార్థనలు చేశారు.

## హెచ్‌సీయూ వ్యవహారం ప్రభుత్వం గుణపాఠంగా తీసుకోవాలి

పలికారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలబెట్టిందన్నారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా తాము తీర్చిదిద్దితే నిలబెట్టుకోవడం ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదని విమర్శించారు. ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక ప్రతిష్ఠను ఈ ప్రభుత్వం దిగజార్చిందని కేసీఆర్ మండిపడ్డారు. హెచ్‌సీయూ విషయంలో మరోసారి రాష్ట్ర ప్రతిష్ఠను దిగజార్చేలా చేశారని కేసీఆర్ కాంగ్రెస్ సర్కారుపై విమర్శలు గుప్పించారు.

### ఆ మూడు జిల్లాల నేతలతో కేసీఆర్ కీలక భేటీ

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత కే. చంద్రశేఖర్ రావు గారి అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన శనివారం ఎర్రవెల్లి నివాసంలో నిర్వహించిన ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు సిహెచ్. లక్ష్మారెడ్డి, ఎస్. నిరంజన్ రెడ్డి, వీ. శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, ఆల్. వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ నేతలు డా. ఆంజనేయ గౌడ్, హనుమంతు నాయుడు, గట్టు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ముఖ్య నేతలు మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, బానోత్ మదన్ లాల్, బానోత్ హరిప్రియ నాయక్, రేగ కాంతారావు, మెచ్చా నాగేశ్వర్ రావు, వనం వెంకటేశ్వర రావు, లింగాల కమల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి నేతలు మాజీ మంత్రి, ఎమ్మెల్యే జి. జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్ర కుమార్, నోముల భగత్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, బొల్లం మల్లయ్య యాదవ్, బడుగుల లింగయ్య యాదవ్, పార్టీ సీనియర్ నేత విజయసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆశన్నగారి, పార్టీ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, పార్టీ రాష్ట్ర నాయకుడు కల్వకుంట్ల వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పుడు జనాభా పెరగడం చాలా అవసరం

భాగంగా ముప్పాళ్లలో స్థానిక కుటుంబాలతో ఆయన మాట్లాడారు. దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండకూడదని చంద్రబాబు వెల్లడించారు. తల్లికి వందనం పథకాన్ని ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ వర్తింపచేస్తామన్నారు. అనంతరం ముప్పాళ్లలోని బాలికల గురుకుల సంక్షేమ వసతి గృహాన్ని, పాఠశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొనడానికి ముప్పాళ్ల వెళ్లిన సీఎం చంద్రబాబు గురుకుల పాఠశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠశాల అంతా కలియదిరిగారు. వంటశాల, భోజనశాలలో పరిశుభ్రతను పరిశీలించారు. కోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, సరుకుల నాణ్యతను పరిశీలించారు. భోజనం రుచిగా, నాణ్యతతో అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి సీఎం తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా అని అడిగారు. అనంతరం డార్మెటరీని పరిశీలించారు.

## బియ్యానికి మోదీ ప్రభుత్వమే డబ్బులు ఇస్తోంది

ఏమని చెప్పినా, ఇవి మోదీ ప్రభుత్వం అందిస్తున్న బియ్యమేనని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేటలో బీజేపీ కార్యకర్తలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఉన్న ఫ్లెక్సీని ఏర్పాటు చేస్తే, పోలీసుల సహాయంతో వాటిని తొలగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటోను ఏర్పాటు చేసుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అదే సమయంలో ప్రధానమంత్రి ఫొటోను కూడా పెట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాస్త విజ్ఞతతో వ్యవహరించాలని సూచించారు. బియ్యం విషయంలో రాష్ట్రం ప్రభుత్వం వాటా ఎంత ఉందో చెప్పాలని బండి సంజయ్ కోరారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పటి నుంచి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తూనే ఉందని గుర్తు చేశారు. ఇన్నేళ్లకు ఇప్పుడు సన్న బియ్యం పంపిణీ చేయడం మొదలు పెట్టారని అన్నారు.

## జమిలి ఎన్నికలతో దేశ జీడీపీలో 1.5 శాతం పెరుగుదల

అసత్య ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. 2034 తర్వాతే జమిలి ఎన్నికలు ఉంటాయని, ప్రస్తుతం వాటికి పునాది మాత్రమే పడిందని నిర్మలా సీతారామన్ అన్నారు.

జమిలి ఎన్నికలపై ఎన్నోసార్లు చర్చలు జరిగాయని గుర్తు చేశారు. నరేంద్ర మోదీ మాత్రమే ఈ అంశాన్ని తెరపైకి తీసుకురాలేదని, 1960 నుంచి ఈ అంశంపై చర్చ జరుగుతోందని స్పష్టం చేశారు. జమిలిని గుడ్డిగా వ్యతిరేకించేవారు, దాని ప్రయోజనాలు తెలుసుకొని మద్దతిస్తే దేశానికి మేలు జరుగుతుందని నిర్మలా అన్నారు. గతంలో దివంగత కరుణానిధి జమిలి ఎన్నికలకు మద్దతు ఇచ్చారని, ఆయన కుమారుడు స్టాలిన్ మాత్రం వ్యతిరేకిస్తున్నారని ఆమె విమర్శించారు.

# మావోయిస్టులకు భారీ దెబ్బ

చొప్పుల అందిస్తాం. పార్టీ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున అందిస్తామని స్పష్టం చేశారు. మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాజాగా సీపీఐ మావోయిస్టుకు చెందిన 86 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరంతా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందినవారు. తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న 'ఆపరేషన్ చేయూత' కార్యక్రమంలో భాగంగా మావోయిస్టులు లొంగిపోయారు. వీరికి తక్షణ సాయం కింద రూ. 25 వేలు అందజేయనున్నాం. ఆపరేషన్ చేయూతలో భాగంగా ఇప్పటివరకూ 224 మంది సరెండర్ అయ్యారు. వీరిలో ఇద్దరు డీవీసీఎంలు, 10 మంది ఏసీఎంలు, పీపీసీఎంలు, 25 మంది పార్టీ సభ్యులు, 74 మిలీషియా సభ్యులు, 23 ఆర్పీసీ సభ్యులు, 41 మంది డీకేఎంఎస్, ఏఎంఎస్ సభ్యులు, 31 సీఎన్ఎం సభ్యులు, 17 జీఆర్‌డీలు, ఒక కొరియర్ ఉన్నారు.

### మార్చిలో 64 మంది మావోయిస్టులు లొంగుబాటు

గత నెలలో 64 మంది మావోయిస్టు పార్టీ సభ్యులు లొంగిపోయారు. తాజాగా మరోసారి భారీ సంఖ్యలో మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసేందుకు రావడం శుభపరిణామం. మావోయిస్టు పార్టీ లక్ష్యాలు, సిద్ధాంతాలను వదిలిపెట్టి మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోతున్నారు. ఛత్తీస్ గఢ్ లో వరుస ఎన్ కౌంటర్లలో భారీగా మావోయిస్టులు చనిపోతున్నారు. దాంతో సరెండర్ అవుతున్న మావోయిస్టుల సంఖ్య భారీగా పెరుగుతోంది. దేశంలో యాంటీ మావోయిస్టు ఆపరేషన్ కొనసాగుతోంది. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టు రహిత దేశంగా భారత్‌ను తీర్చిదిద్దుతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. దేశంలో మావోయిస్టు ప్రభావిత జిల్లాలు ఇటీవల 12 నుంచి 6కి తగ్గినట్లు ప్రకటించారు.

## చంద్రబాబు పిలుపుతో పీ4కి అనూహ్య స్పందన

ప్రసాద్ సీడ్స్ అధినేత ప్రసాద్, పీ4 కార్యక్రమానికి స్పందించి తనవంతు సహాయం చేయడానికి ముందుకు వచ్చారు.ప్రసాద్ సీడ్స్ చైర్మన్ కారుమంచి ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి తమ ఆలోచనను తెలియజేశారు. కొమ్మమూరు ఎత్తిపోతల పథకం నిర్మాణానికి రూ.10 కోట్లు విరాళంగా ఇస్తామని ప్రకటించారు. దీని ద్వారా తమ స్వగ్రామమైన కాకమానుతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో సాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నాలుగు దశాబ్దాలుగా విత్తన వ్యాపారంలో ఉన్న కారుమంచి ప్రసాద్, 1995 నుంచి ఆ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలకు సహాయం చేస్తున్నారు. కారుమంచి ప్రసాద్ చేసిన విరాళం ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని చంద్రబాబు అన్నారు. కొమ్మమూరు ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కోసం వెంటనే డీపీఆర్ సిద్ధం చేయాలని, అనుమతులు మంజూరు చేయాలని జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. ప్రసాద్ అందించే ఆర్థిక సహాయంతో అధికారులు సమన్వయం చేసుకుని లిఫ్ట్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. తన ఆలోచనలకు అనుగుణంగా ప్రజలు ముందుకు రావడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. 43 కిలోమీటర్ల పొడవున్న కొమ్మమూరు కాలువలో చివరి 10 కిలోమీటర్ల మేర భూములకు సాగునీరు సరిగా అందడం లేదు. ఈ సమస్యను పరిష్కరించడానికి కాకమాను దగ్గర కొమ్మమూరు కాలువపై లిఫ్ట్ నిర్మించాల్సి ఉంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే కాకమాను, బీకే పాలెం, అప్పాపురం, గరికపాడు, కొండపాతూరు గ్రామాల్లోని సుమారు 5,315 ఎకరాలకు సాగునీరు అందుతుంది. అలాగే, కాకమాను మండలంలో తాగునీటి సమస్య కూడా తీరుతుంది. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా 10 కిలోమీటర్ల పొడవునా చివరి ఆయకట్టు వరకు 100 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా 100 అడుగుల వెడల్పుతో కాలువను అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. ప్రసాద్ వ్యక్తిగతంగా సహాయం చేయడానికి ముందుకు రావడంతో ప్రభుత్వం కూడా అవసరమైన నిధులు వెచ్చించి పనులు పూర్తి చేయనుంది.

# సీఎస్ వీఆర్ఎస్.?

అయితే రాష్ట్రంలో ప్రధాన సమాచార కమిషనర్ పదవి 2020 ఆగస్టు 24న ఖాళీ అయింది. చివరి సమాచార కమిషనర్ 2023 ఫిబ్రవరి 24న పదవీ విరమణ చేశారు. ఆ తర్వాత ఆ స్థానాల్లో ఎవరినీ నియమించలేదు. ఢిల్లీలోని కేంద్ర సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్‌తో పాటు రాష్ట్రాల్లోని సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్, కమిషనర్ల పోస్టులను 8 వారాల్లోగా భర్తీ చేయాలని సుప్రీంకోర్టు ఈ ఏడాది జనవరి 7న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. పైగా రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం కమిషనర్లు లేకపోవడం వల్ల ఆర్టీఐ కింద సమాచారం పొందడం కష్టంగా మారిందని చాలామంది అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో రాజా సదారాం, బుద్ధామురళి ప్రధాన కమిషనర్లుగా పనిచేశారు.

వారి తర్వాత ఆ స్థానంలో ఎవరినీ నియమించకపోవటంతో ప్రజల నుంచి ఆగ్రహం వ్యక్తమవుతోంది. కాగా గత ఏడాది జూన్ నెలలో ఈ పదవుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. చాలామంది జర్నలిస్టులు, న్యాయవాదులు, పదవీ విరమణ చేసిన అధికారులు ఈ పదవుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వారి దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేశారని సమాచారం. ఈ క్రమంలో రాష్ట్ర సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్‌గా శాంతి కుమారి ఎంపికయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆమె ఈ పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నారని గత నెల రోజులుగా సచివాలయంలో చర్చ జరుగుతోంది. శనివారం జరిగిన సమావేశంలో ఆమె పేరును ఖరారు చేసే అవకాశం లేకపోలేదని సమాచారం. ప్రభుత్వం ఆమె పేరును ఖరారు చేయగానే శాంతి కుమారి స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకుంటారని తెలుస్తోంది.

## ఏప్రిల్ 30 వరకు రేషన్ కార్డుల దరఖాస్తుకు అవకాశం

**హైదరాబాద్ :** తెలంగాణలోని రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ కేవైసీ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగించింది. వాస్తవానికి మార్చి 31 తేదీ వరకే ఈ కేవైసీ పూర్తి చేసుకునేందుకు గడువు ముగిసింది. కేంద్ర ప్రభుత్వం మరో నెల పొడిగింపు ప్రకటనతో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఊరట కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. రేషన్ కార్డుదారులకు సబ్సిడీ పంపిణీలో పారదర్శకత నిర్ధారించడంతో పాటు అనర్హులకు కార్డుల ఏరువేతపై కేంద్రం ఫోకస్ చేస్తుంది. జాతీయ ఆహార భద్రత చట్టం కింద రేషన్ కార్డుదారులకు పలు రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాలు ఉచిత బియ్యం అందిస్తున్నాయని తెలిసిందే. మార్చి 31లోగా ఈకేవైసీ పూర్తి చేయని వారికి రేషన్ కార్డులు రద్దు చేయాలని ప్రభుత్వం ప్రకటించింది. కానీ సర్వర్ల ప్రాబ్లమ్ ఉండటం, లబ్దిదారులకు ప్రభుత్వ ప్రయోజనాలు, సంక్షేమం దూరం కావొద్దని భావించి కేంద్రం ఏప్రిల్ వరకు ఈకేవైసీకి గడువు ఇచ్చింది. దాంతో రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ కార్డుదారులకు ఏప్రిల్ నెలాఖరులోగా ఈకేవైసీ పూర్తి చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఈకేవైసీ పూర్తి చేసుకునేందుకు గతంలో పలుమార్లు గడువు పొడిగించింది. ఇటీవల ఏప్రిల్ 30 తేదీ వరకు ఈకేవైసీకి గడువు ఇచ్చింది. ఈకేవైసీ ప్రక్రియ కోసం డెడ్ లైన్ పొడిగించడం ఇది నాలుగోసారి అని, ప్రస్తుతం రేషన్ కార్డులు ఉన్న వారికి ఇక భవిష్యత్తులోకి గడువు పొడిగింపు ఉందని కేంద్రం స్పష్టం చేసింది.

పారదర్శకత కోసం, అక్రమాలు అరికట్టేందుకు చేసే ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయకపోవడం లబ్ధిదారుల నిర్లక్ష్యమని అధికారులు అంటున్నారు. ఏప్రిల్ 30 తేదీలోగా ఈకేవైసీ పూర్తి చేసుకున్న రేషన్ కార్డుదారులు మాత్రమే ప్రయోజనాలు పొందనున్నారు. తరువాత ఈకేవైసీ పూర్తి చేసుకోని రేషన్ కార్డు దారులకు బియ్యం, సహా రేషన్ సరుకులు అందించరు. అలాంటి రేషన్‌కార్డులను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచించింది. ఈ ఈకేవైసీ ప్రక్రియను డీలర్లను సంప్రదించి పూర్తి చేయవచ్చు. గడువు ముగుస్తుందని మార్చి నెలాఖరులో రేషన్ షాపులకు క్యూ కట్టడం, ఆన్ లైన్ పోర్టల్ లో ప్రయత్నించడంతో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దాంతో ప్రభుత్వం మరో నెలల రోజులు ఈకేవైసీ గడువు పొడిగించింది.

రేషన్ షాపులు, ఆధార్ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ పోర్టల్‌లను సంప్రదించి వ-ఐజఅ ప్రక్రియను సులభంగా చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. చివరి తేదీ వరకు ఎదురుచూడకుండా వీలు చూసుకుని, సాధ్యమైనంత త్వరగా రేషన్‌కార్డు దారులు ఈకేవైసీ పూర్తి చేసుకుని కార్డు రద్దు అవకుండా, లేక రేషన్ సరుకులు నిలుపుదల చేయకుండా జాగ్రత్త పడాలని చెబుతున్నారు. ఎంత బిజీగా ఉన్నా తప్పకుండా ఈకేవైసీ ప్రక్రియను ఏప్రిల్ నెలాఖరులోగా చేసుకుని లబ్ధిదారులు కేంద్రం, రాష్ట్రం అందిస్తున్న ప్రయోజనాలను పొందాలని సూచించారు.మరోవైపు తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఈ నెల నుంచి సన్న బియ్యం అందిస్తోంది. ఉగాది పండుగ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టారని తెలిసిందే.

కొత్త రేషన్ కార్డులకు సైతం దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని.. అప్లికేషన్లు పరిశీలించి జారీ చేస్తూనే ఉంటామన్నారు. రెండు రకాలుగా కొత్త రేషన్ కార్డులను జారీ చేయనుంది ప్రభుత్వం. ఇదివరకే ఉన్న వారి కార్డులను సైతం అప్ డేట్ చేసి ఏటీఎం, పాన్ కార్డు తరహాలో ఉండే కార్డులను అందజేయనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటీవల తెలిపారు.

# పిఠాపురంలో ఉద్రిక్తత

### టీడీపీ, జనసేన పోటాపోటీ నినాదాలు

**పిఠాపురం** కాకినాడ జిల్లా, పిఠాపురంలో మరోసారి ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఎమ్మెల్సీ నాగబాబు పర్యటనను టీడీపీ కార్యకర్తలు అడుగడుగునా అడ్డుకున్నారు. టిడిపి, జనసేన నేతలు బలబలాలు ప్రదర్శించుకున్నారు. నాగబాబు కుమారపురంలో పర్యటించిన సందర్భంలో జై వర్మ.. జై టిడిపి అంటూ టిడిపి కార్యకర్తలు నినాదాలు చేసారు. జై జనసేన.. జై కళ్యాణ్ బాబు అంటూ జనసేన కార్యకర్తల ప్రతి నినాదాలు చేసారు. ...

## ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ రైతు మీటింగ్ కు వస్తున్న వాహనం బోల్తా

**రంగారెడ్డి** చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి లో ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ప్రకృతి సేంద్రీయ రైతు సమ్మేళన కార్యక్రమాన్ని బయలు దేరిన తాండూరు ప్రాంతానికి చెందిన రైతులు ఎల్వెర్తి గ్రామ సమీపం కి రాగానే వాళ్ళు వస్తున్న క్వాలిస్ వాహనం బోల్తా పడడంతో అందరికి తీవ్ర గాయాలయ్యాయి వెంటనే వారిని అంబులెన్స్ లో శంకర్ పల్లిలోని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు.వాహనం లో 8 మంది రైతులు ఉన్నట్లు వాహన ఓనర్ యాదవ రెడ్డి తెలిపారు.పూర్తిగా టర్నింగ్ ఉండటం తొ డ్రైవర్ గమనించ లేక సడన్ బ్రేక్ వేయడం తో రోడ్డు అవతలికి వాహనం దూసుకపోవడంతో ఎదురుగా కారు రావడం తో వెంటనే డ్రైవర్ బ్రేక్ వేయడం తో పల్టీ పడి రైతులకు తీవ్ర గాయాలు అయ్యాయి.

## తెల్ల రేషన్ కార్డు లబ్దిదారుల ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే

**నల్లగొండ** నకిరేకల్ మండల కేంద్రంలో లక్ష్మమ్మ అనే తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారుల ఇంట్లో ఎమ్మెల్యే వేముల వీరేశం. సన్న బియ్యం అన్నం తిన్నారు. ఎమ్మెల్యేకి రేషన్ బియ్యాన్ని వండి అన్నం వడ్డించిన లక్ష్మమ్మ, భోజనంలో గోంగూర పచ్చడి, పప్పు, పచ్చిపులుసు, మజ్జిగ ఏర్పాటు చేసింది. ఎమ్మెల్యే గోంగూర పచ్చడి అడిగి మరి వేయించుకున్నారు. తన ఇంట్లో ఎమ్మెల్యే అన్నం తినడంతో లక్ష్మమ్మ కుటుంబం సంతోషం వ్యక్తం చేసింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్ష్మమ్మ కి రేషన్ కార్డు ద్వారా 24 కిలోల సన్న బియ్యం వచ్చాయి. సన్న బియ్యం అన్నం చాలా బాగా ఉంది. ఆప్యాయంగా పిలిచి భోజనం పెట్టిన లక్షణమ్మ కుటుంబానికి అండగా ఉంటాను. పరిస్థితిని గమనించి వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లను సాంక్షన్ చేశాను, నకిరేకల్ లో మొట్టమొదటి ఇల్లు లక్ష్మమ్మ కుటుంబానికి ఇస్తున్నానని అన్నారు.

## సీతమ్మ వారికి 'బంగారు' చీర



**హైదరాబాద్** సిరిసిల్లకు చెందిన చేనేత కార్మికుడు హరిప్రసాద్ శ్రీ రామనవమి సందర్భంగా పట్టు వస్త్రాలను నేసాడు. పది రోజుల పాటు శ్రమించి పట్టుచీరపై భద్రాద్రి ఆలయ మూలవిరాట్టు నేసాడు. చీరపై 'శ్రీరామ రామ రామేతి..' శ్లోకాన్ని 51 సార్లు వచ్చేలా నేసాడు. ఒక గ్రాము గోల్డ్ జరీ పట్టుతో నేసిన ఈ ఏడు గజాల చీర బరువు 800 గ్రాములు. ఏటా సీతారాముల కళ్యాణానికి పట్టువస్త్రాలు నేసే అవకాశం సిరిసిల్ల నేతన్నలకు కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డికి చేనేత కార్మికుడు విజ్ఞప్తి చేసాడు.

## సమాజాభివృద్ధికి బాబూ జగ్జీవన్ రామ్ అవిరళ కృషి

**- ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు**



**తిరుపతి :** సమాజాభివృద్ధికి బాబూ జగ్జీవన్ రామ్ ఎనలేని కృషి చేశారని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు పేర్కొన్నారు. ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం (విద్యుత్ నిలయం)లో శనివారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి సంతోష రావు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ అంచెలంచెలుగా ఎదిగి సుదీర్ఘకాలం పాటు దేశ వ్యవహారాల్లో ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. ఆయన కేంద్ర వ్యవసాయశాఖామంత్రిగా కొనసాగిన సందర్భంలో దేశంలో ఆహార సమస్య పరిష్కారానికి అహర్నిశలూ కృషి చేశారన్నారు.

అలాగే రక్షణ శాఖా మంత్రిగా వున్నపుడు బంగ్లాదేశ్ సమస్యను చాకచక్యంగా పరిష్కరించారని తెలిపారు. సంస్థ ఉద్యోగులు మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని సంస్థ అభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందించాలని, బాబూ జగ్జీవన్ రామ్ మార్గదర్శకాలకు అనుగుణంగా నేటి యువత సమాజాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు (ఎఫ్ఎసి) వై. లక్ష్మీ సరసయ్య, పి. ఆయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణాదేవి, డి.ఎస్. వరకుమార్, పి. హెచ్. జానకిరామ్, జనరల్ మేనేజర్లు ఎం. కృష్ణా రెడ్డి, సి. రామచంద్ర రావు, మురళి, ఎస్ఇ/సివిల్(ఇన్చార్జ్) డి. తిరుమల రావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలానగర్‌లో బాబే జగ్జీవన్ రామ్ జయంతి

**మేడ్చల్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆధ్వర్యంలో శనివారం బాలానగర్ లోని నర్సాపూర్ చౌరస్తా వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రాం 118వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ విభాగ అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని దీనిలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడమే కాకుండా వారికి చేరేలా చూస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వము ఏర్పడిన తర్వాత సాంఘిక సంక్షేమ పాఠశాలలలో విద్యార్థులకు సన్న బియ్యంతో పాటు డైట్ చార్జీలను సైతం పెంచారని అదేవిధంగా మెరుగైన వసతి సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లు, పలువురు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

**-టి జి ఉద్యోగ సంఘాల జె ఏ సి రాష్ట్ర అధ్యక్షులు వి. లచ్చిరెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగాయి**

**-అధ్యక్షులుగా జి ఆనంద్, నాయబ్ తహసీల్దార్, మేడిపల్లి**

**-ప్రధాన కార్యదర్శిగా సి హెచ్ భూమయ్య,గిర్దావర్, జగిత్యాల రూరల్**



జగిత్యాల జిల్లా బ్యూరో(ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం, తెలంగాణ ఉద్యోగ సంఘాల జె ఏ సి రాష్ట్ర అధ్యక్షులు వి. లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని నూతన కార్యవర్గం ఒక ప్రకటనలో తెలిపారు.జగిత్యాల జిల్లా తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, నూతన కార్యవర్గ అధ్యక్షులుగా జి ఆనంద్, నాయబ్ తహసీల్దార్, మేడిపల్లి, ప్రధాన కార్యదర్శిగా సి హెచ్ భూమయ్య, గిర్దావర్, జగిత్యాల రూరల్,అసోసియేట్ ప్రెసిడెంట్ -1 గా డి రాజశేఖర్, సీనియర్ సహాయకులు, ఆర్ డి ఓ ఆఫీస్ జగిత్యాల, అసోసియేట్ ప్రెసిడెంట్-2 గా కట్ట విష్ణు, నాయబ్ తహసీల్దార్, కోరుట్ల, కోశాధికారిగా నరేందర్, గిర్దావర్, జగిత్యాల అర్బన్, ఉపాధ్యక్షులు -1గా ఎం. కిరణ్ కుమార్ ,నాయబ్ తహసీల్దార్, మహిళా ఉపాధ్యక్షులు-2 గా ఎన్. నీతా, నాయబ్ తహసీల్దార్, ఉపాధ్యక్షులు -3 గా గణేష్ నాయబ్ తహసీల్దార్, ఉపాధ్యక్షులు -4 గా బి. శ్రీనివాస్, నాయబ్ తహసీల్దార్, ఉపాధ్యక్షులు-5 గా సురేష్, సీనియర్ సహాయకులు, సంయుక్త కార్యదర్శి -1 గా ఎల్. తిరుపతి నాయక్,నాయబ్ తహసీల్దార్ , జగిత్యాల, సంయుక్త కార్యదర్శి -2 గా బి. రమేష్, సీనియర్ సహాయకులు, సాంస్కృతిక కార్యదర్శి -1 గా నవీన్, సర్వేయర్, సాంస్కృతిక కార్యదర్శి -2 గా సి.హెచ్ కృష్ణ, సీనియర్ సహాయకులు,ఆర్గనైజింగ్ సెక్రటరీ-1 గా జే. రాజేందర్ రావు, ఫుడ్ ఇన్స్పెక్టర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ-2 గా జి.తిరుపతి, గిర్దావర్, క్రీడా ప్రచార కార్యదర్శి-1 గా పి. రాజేశం, జూనియర్ సహాయకులు, క్రీడా ప్రచార కార్యదర్శి-2 గా పి.రాజలింగం సీనియర్ సహాయకులు, కార్యవర్గ సభ్యులు గా సంతోష్ రెడ్డి నాయబ్ తహసీల్దార్, అర్చన సీనియర్ సహాయకులు, సంధ్యారాణి సీనియర్ సహాయకులు, రాజేశ్వరి గిర్దావర్, వినయ్ గిర్దావర్, వెంకటేష్ సీనియర్ సహాయకులు, వి. భాస్కర్ రావు సీనియర్ సహాయకులు, శ్రీనివాస్ గిర్దావర్, సుధాకర్, జూనియర్ సహాయకులు, రాపర్తి రాజేందర్, జంగిలి ఓంప్రసాద్, పోచయ్య , గంగారాం ఉన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలం, చెక్కపల్లి గ్రామంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై,బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధనకు, పాటు పడాలని పిలుపునిచ్చారు.నేటి యువత వారి జీవితాలను తెలుసుకొని నిత్య జీవితంలో ముందుకు పోవాలన్నారు. ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తోందని తెలిపారు. 10 ఏళ్లుగా పాడవబడిన మర్రిపల్లి రిజర్వాయర్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని,వచ్చే వర్షాకాలంలో మర్రిపల్లి రిజర్వాయర్లో నీటిని ఆపే విధంగా పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రిజర్వాయర్లో నీటి నిల్వ ఉండడం వల్ల భూగర్భ జలాలు పెరిగి మన ప్రాంతంలోని సాగునీటికి, త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండయని అన్నారు.రాజ్యాంగ పరిరక్షణ కు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తోందని,మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్మా గాంధీ, రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగు జాడల్లోనే "జై బాపు, జై భీమ్, జై సం విధాన్"పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు విప్.ఆది శ్రీనివాస్ వెల్లడించారు.

# వేములవాడ పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**- బహుజనసేన జిల్లా ఆర్గనైజేషన్ అధ్యక్షులు : జింక శ్రీధర్**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ కార్యాలయంలో దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త మరియు దేశ మాజీ ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్ రామ్ సేవలు నేటి సమాజానికి ఆదర్శం అన్నారు. దేశ స్వతంత్ర పోరాటంలో కీలకపాత్ర పోషిస్తూనే సామాజిక సమానత్వం కోసం ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించి సామాజిక సమానత్వం కోసం వారు చేసిన పోరాట స్ఫూర్తిని మరువలేమన్నారు. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వేములవాడ పట్టణంలో లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ప్రభుత్వం ఏర్పాటు చేసి నేటి యువతకు మహనీయుని స్ఫూర్తి అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అణగారిన వర్గాల నుండి దేశ ఉప ప్రధానిగా ఎదిగిన విధానం నేటితరం యువత ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన రాజన్నసిరిసిల్ల ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి లక్కే సాగర్, ఉపాధ్యక్షుడు సుంకరి శ్రీకాంత్, వేములవాడ మండల అధ్యక్షుడు నేదురి రాజు, జింక శ్రీకాంత్, ముద్రకోల గణేష్, నేదురి శ్రీకాంత్, అలువాల రాము, పొత్తూరి మనోహర్, లక్కే దినాకర్, మల్లారం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎంఏ ఆర్ పి ఎల్ విజేతగా రక్షక్ రేంజర్స్










వేములవాడ,(ప్రశ్న న్యూస్) ఇండియన్ మెడికల్ అసోసియేషన్, రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజన్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో రక్షక్ రేంజర్స్ జట్టు విజేతగా నిలిచింది. వేములవాడ పట్టణంలోని బాలానగర్ మైదానంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ లో గ్రూప్ ఎ లో జస్టిస్ జాగ్వార్స్ (అడ్వకేట్స్), లయన్ లెజెండ్స్ (లయన్స్ క్లబ్ మెంబర్స్), మెడికో మార్వెల్స్ (డాక్టర్స్) జట్లు, గ్రూపు బి లో రక్షక్ రేంజర్స్ (పోలీస్), బ్లాక్ బోర్డ్ బ్లాస్టర్స్ (టీచర్స్), హెడ్ లైన్ హిట్టర్స్ (మీడియా) జట్లు పోటీపడ్డాయి. లీగ్ దశలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జస్టిస్ జాగ్వార్స్, రక్షక్ రేంజర్స్ జట్ల మధ్య శనివారం ఉదయం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న రక్షక్ రేంజర్స్ జట్టు 13.5 ఓవర్లలో 99 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యింది. అనంతరం వంద పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన జస్టిస్ జాగ్వార్స్ జట్టు 11.3 ఓవర్లలో కేవలం 43 పరుగులు మాత్రమే చేసి ఆల్ అవుట్ అయింది. ఫలితంగా రక్షక్ రేంజర్స్ జట్టు 55 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి ఐఎంఏ ఆర్ పి ఎల్ ట్రోఫీని కైవసం చేసుకుంది. రక్షక్ రేంజర్స్ ఆటగాడు సిహెచ్ రాజు బ్యాటింగ్లో 17 బంతుల్లో 25 పరుగులతో నాట్ అవుట్ గా నిలవడంతోపాటు మూడు ఓవర్లు బౌలింగ్ చేసి తొమ్మిది పరుగులు మాత్రమే ఇచ్చి కీలకమైన మూడు వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ గా నిలిచాడు. రన్నర్స్ గా నిలిచిన జస్టిస్ జాగ్వార్స్ జట్టులో బర్ల శ్రీను తను వేసిన మూడు ఓవర్లలో కేవలం 12 పరుగులు మాత్రమే ఇచ్చి నాలుగు వికెట్లు సాధించి ఉత్తమ బౌలర్ అవార్డు పొందారు. మహిళ వైద్యుల మధ్య జరిగిన పోటీలో వేములవాడ వైద్యులతో కూడిన శక్తి వారియర్స్ జట్టు సిరిసిల్ల వైద్యులతో కూడిన రుద్రమ రైడర్స్ పై విజయం సాధించి ట్రోఫీ కైవసం చేసుకున్నారు. విజేతలకు స్థానిక శాసనసభ్యుడు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ట్రోఫీ అందజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్ శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ లీలా శిరీష, ఉపాధ్యక్షుడు డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్, కార్యదర్శి డాక్టర్ అభినయ్, సీనియర్ వైద్యులు డాక్టర్ సత్యనారాయణ స్వామి, డాక్టర్ మనోహర్, డాక్టర్ పద్మలత డాక్టర్ ఎం ఆనంద రెడ్డి, డాక్టర్ శోభారాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం, గవర్నమెంట్ లీడర్ బొడ్డు ప్రశాంత్, వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్, రూరల్ సీఐ శ్రీనివాస్, చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఆయా జట్ల కెప్టెన్లు, క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం లభిస్తుంది

**- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్**

**- గంజాయి రహిత తెలంగాణ రాష్ట్రంగా తయారు చేయడమే లక్ష్యంగా చర్యలు**

**- ఐఎంఏ క్రికెట్ ముగింపు వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ : ఆది**







వేములవాడ,(ప్రశ్న న్యూస్) క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధ్రుఢత్వం లభిస్తుందనీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాజన్న జిల్లా ప్రీమియం లీగ్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ గీతే, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడా పోటీల నిర్వహణ వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలతో స్నేహభావం పెరగడానికి ఉపయోగపడుతుందని అన్నారు. క్రీడలు అంటే ప్రత్యేక ఆసక్తితో వాలీబాల్ పోటీలలో పాల్గొని మంచి బహుమతుల సైతం తాను సాధించానని ప్రభుత్వ విప్ తెలిపారు.యువత కబడ్డీ కోకో వాలీబాల్ మొదలగు అన్ని రకాల క్రీడల వైపు ఆసక్తి చూపించాలని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. యువత సన్మార్గంలో నడిచేందుకు గంజాయి రహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూపొందించిన ప్రణాళికలను పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలని అన్నారు.మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారిన వ్యక్తులను కౌన్సెలింగ్ ద్వారా మార్చే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు.2036 ఒలంపిక్స్ నాటికి తెలంగాణ నుంచి పతకాలు సాధించాలని ఎలక్షన్ కు ప్రభుత్వం క్రీడా జ్యోతి పాలసీ తయారు చేస్తుందని అన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. నిత్యం బిజీగా ఉండే డాక్టర్లు,లాయర్లు, ఉపాధ్యాయులు, పోలీసులు, పాత్రికేయులు,లయన్స్ క్లబ్ సభ్యులు అంతా ఒక చోట కలసి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వేములవాడ ప్రాంతంలో మినీ స్టేడియం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, మర్రిపల్లి ప్రాంతంలో ఐదు ఎకరాల స్థలంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

# ధరలేని ధాన్యం.. మద్దతుధర మాయ

**నల్గొండ** తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధర ప్రకారం ? సన్న రకాల వరి (హెచ్ఎంటీ , జైరాం చింట్లు,మహేంద్ర) ధర రూ.2320. క్వింటాల్కు అదనంగా రూ.500 బోనస్ కలిపి రూ.2820 చెల్లించాల్సి ఉంది. తేమ శాతం 17 లోపల ఉంటే ? ఈ ధర వర్తించాలి. కానీ మిల్లుల్లో వాస్తవ పరిస్థితి పూర్తిగా భిన్నం. తేమ,పచ్చ గింజ, రంగు మార్పు వంటి నెపాలు చూపుతూ ? రైతులకు క్వింటాలు కు రూ.2400 కూడా ఇవ్వట్లేదు. ఫలితంగా రైతులు ధాన్యాన్ని నష్టాల్లో అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదే బియ్యం మార్కెట్లో కిలోకు రూ.60 దాటి విక్రయమవుతోంది. కానీ దీనికి మూలమైన రైతుకి మాత్రం గిట్టుబాటు లేని ధర. వ్యవసాయానికి పెట్టుబడి పెరిగినా, లాభం కనపడడం లేదు. మిల్లర్లు సిండికేట్ గా మారి రైతులను నిలువునా దోచుకుంటున్నారు.ఒక రోజు ముందే రేపటి ధరను నిర్ణయించి వాట్సాప్ గ్రూప్ లలో పోస్ట్ లు చేసుకుంటున్నారు.ఎవరి వద్దకెళ్లినా ధర ఒకటే. ఇది రైతుల ఆత్మవిశ్వాసాన్ని తొలగించే స్థాయికి చేరుతోంది.నిఘా లేకపోవడం వల్లే వ్యవస్థ పూర్తిగా విఫలమవుతోంది.రైతుకు మద్దతుధర ఇచ్చేందుకు వచ్చిన విధానాలు, ఆదేశాలు క్షేత్ర స్థాయిలో అమలుకావడం లేదు. రైతు నష్టాల్లోకి జారుకుంటున్న వ్యవసాయాన్ని గౌరవించాల్సిన సమయం ఇది.ప్రభుత్వం ఆదుకోకపోతే రైతు భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుంది.మద్దతుధర లభించని పంట రైతును మళ్లీ అప్పుల బాటలో పడేస్తోంది.ప్రభుత్వం తక్షణమే రైస్ మిల్లులపై నిఘా పెట్టాలి. రైతు కష్టాన్ని పణంగా పెట్టే ధోరణికి అడ్డుకట్ట వేయాలి.ధాన్యం కొనుగోళ్లలో సిండికెట్ గా మారిన మిల్లర్ల పైఉక్కు పాదం మోపాలి. ఎందుకంటే రైతు బతికితేనే దేశ భవిష్యత్తు బాగుంటుంది.

# కుల వివక్షను ధైర్యంగా ఎదిరించిన వ్యక్తి జగ్జీవన్ రామ్

**వికారాబాద్** స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని, కేంద్ర మాజీ మంత్రి, స్వర్గీయ డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని బిజేఅర్ చౌరస్తాలో విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ఎస్సీ సంఘాల ప్రతినిధులు, అభిమానులు పాల్గోన్నారు. స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతు చిన్నతనంలోనే అంటరానితనాన్ని, కుల వివక్షను ధైర్యంగా ఎదిరించిన వ్యక్తి జగ్జీవన్ రామ్ బీహార్ లోని చిన్న గ్రామంలో పుట్టిన జగ్జీవన్ రామ్ గారు దేశ స్థాయిలో అత్యున్నత పదవులను అలంకరించి స్వాతంత్ర్య సమరంలో పాల్గొని జైలు జీవితం గడిపారు. స్వతంత్ర భారతదేశ రాజ్యాంగ రూపకల్పనలో సభ్యునిగా అన్ని వర్గాలకు సమన్యాయం జరిగే విదంగా వ్యవహరించారు. భారతదేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా తదుపరి వ్యవసాయ, రక్షణ శాఖలను నిర్వహించి దేశంలో అత్యధిక కాలం కేంద్ర మంత్రిగా కొనసాగిన రికార్డు వారి సొంతం దానితో పాటుగా 1936 నుండి 1986 వరకు 50 సంవత్సరాలు చట్ట సభలలో సభ్యునిగా ఉండడం వరల్డ్ రికార్డు సృష్టించారు. అన్ని వర్గాల ఆదరణ, సేవాభావంతోనే వారు అన్ని దశాబ్ధాలు రాజకీయ, ప్రజా జీవితంలో కొనసాగారని నేటి రాజకీయ నాయకులకు బాబు జగజ్జీవన్ రామ్ గారు ఆదర్శం కావాలన్నారు. పదవులకు వన్నె తెచ్చిన నాయకులు బాబు జగజ్జీవన్ రామ్ గారని భారతదేశ మొదటి కార్మిక శాఖ మంత్రిగా దేశంలో కార్మికుల హక్కుల పరిరక్షణకు అనేక చట్టాలను రూపొందించారు. తరువాత 1971 లో జరిగిన భారత్ పాక్ యుద్ధ సమయంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా ఉన్న జగజ్జీవన్ రామ్ గారు ఇందిరాగాంధీ ఆదేశాలకు అనుగుణంగా విజయవంతంగా సేనలను నడిపించడంతో పాటుగా బంగ్లాదేశ్ దేశ స్థాపనలో కీలక పాత్ర వహించారని తెలిపారు .1974 లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హరిత విప్లవాన్ని ప్రారంభించి దేశంలో ఆహార ధాన్యల కొరతకు పరిష్కారం కల్పించారు.

బాబు జగజ్జీవన్ రామ్ సూచించిన అన్ని వర్గాలకు సమ న్యాయం అనే మార్గంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రజలకు అందిస్తున్నదన్నారు. కుల, మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అర్హులైన అన్ని వర్గాలకు అందుతున్నాయి తెలిపారు .

## క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో

# మృతి చెందిన బీటెక్ విద్యార్థి

**హైదరాబాద్** సీఎంఆర్ కాలేజీలో నిర్వహించిన టోర్నమెంట్లో క్రికెట్ ఆడుతూ ఖమ్మం జిల్లాకు చెందిన బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థి కుప్పకూలాడు. వెంటనే ఆసుపత్రికి తరలించారు. అప్పటికే చనిపోయినట్టు వైద్యులు నిర్ధారించారు. కళ్ల ముందే తమ స్నేహితుడు మృతి చెందడంతో తోటి విద్యార్థులు తీవ్ర ఆవేదనకు గురైయాడు.

# కనకదుర్గమ్మ వారధిపై రోడ్డు ప్రమాదం

**తాడేపల్లి** తాడేపల్లి విజయవాడ కనకదుర్గమ్మ వారధి పై శనివారం తెల్లవారుజామున భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు వెనుక నుండి టాటా ఏస్ వాహనాన్ని ఢీ కొట్టింది. ఘటనలో వారధి రెయిలింగ్ వాల్ డ్యామేజ్ అయింది. టాటా ఏస్ వాహనం నుజ్జు నుజ్జు అయింది. బస్సుకు పాక్షికంగా దెబ్బతిన్నది.

# కిడ్నాప్ కేసులో ఆరుగురు అరెస్ట్

**- రెండు కార్లు, 7 సెల్ ఫోన్లు, 4 కత్తులు, ప్లాస్టిక్ రోప్, వాటర్ ప్రూఫ్ టేప్ స్వాదీనం**



**తిరుపతి** కిడ్నాప్ కేసులో ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేసి రెండు కార్లు, 7 సెల్ ఫోన్లు,4 కత్తులు, ప్లాస్టిక్ రోప్, వాటర్ ప్రూఫ్ టేప్ స్వాదీనం చేసుకున్నారు. అలిపిరి పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో డిఎస్పి శ్రీలత కేసు వివరాలు వెల్లడించారు. మార్చి 28,29, కాసరం రాజేష్ కుటుంబం కిడ్నాప్ అయింది. కాసరం రాజేష్ తల్లికి 1.5 కోట్ల ధనం వస్తుందని తెలుసుకున్న తోటి స్నేహితుడు భార్గవ్,అరుణ్ కుమార్ తో కలసి పక్కా ప్లాన్ వేసారు. అనుమానం రాకుండా ఇవ్వవలసిన 24 లక్షల రూపాయలు ఇస్తానని నమ్మబలికి కుటుంబాన్ని పిలిపించి కిడ్నాప్ చేసారు. అయితే, బాధితుడు రాజేష్ కిడ్నాప్ వ్యవహారాన్ని పసిగట్టి, కిడ్నాపర్ల నుండి తిరగబడి అయితే పల్లె వద్ద తప్పించుకొని 100 కు కాల్ చేసాడు. అప్రమత్తమైన కిడ్నాపర్లు చిత్తూరు వద్ద రాజేష్ తల్లిని వదిలిపెట్టి, కుటుంబాన్ని మరొక చోట వదిలేసి పారిపోయారు. బాధితుడు రాజేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కిడ్నాపర్లను రేణిగుంట-కడప మార్గంలోని కుక్కల దొడ్డివద్ద అరెస్టు చేశారు. నిందితులు జీవకోనక చెందిన సంగీతం భార్గవ్, తిమ్మినాయుడుపాలెం పంచాయతీ కి చెందిన వట్టి కుంట అరున్ కుమార్, .శ్రీకాళహస్తి మండలం, జోగరాజుపల్లి గ్రమాంకు చెందిన దామతోటి సాయి కుమార్, రేణిగుంట మండలం , తిమ్మయ్య గుంట గ్రామం కు చెందిన బలిపాకు మణికంఠ, . ఏర్పేడు మండలం, ఇసుకతగేలి హరిజనవాడ కు చెందిన చీరాల ప్రకాష్, పెళ్లకూరు మండలం,చిల్లకూరు హరిజనవాడ కు చెందిన సిరియల గణేష్. కిడ్నాపర్ల వద్ద మత్తును కలిగించే ఇంజక్షన్లు ఉన్నట్లు గుర్తించాం. ఈ కిడ్నాప్ వ్యవహారంలో మత్తు ఇంజక్షన్లు వినియోగించలేదు. అరుణ్ కుమార్ పై ఈస్ట్ పోలీస్ స్టేషన్ లో మర్డర్ కేసు, వారణాసి ఎటిఎం కేసు, రామకుప్పం,సంబేపల్లి లో కిడ్నాప్ కేసులు వున్నాయి. భార్గవ్ పై ఈస్ట్ పోలీస్ స్టేషన్ లోమర్డర్ కేసు, రామకుప్పం కిడ్నాప్ కేసు వుంది. సాయికుమార్ పై దొంగతనం కొట్లాట కేసులు ఉన్నాయి. అరెస్టు చేసిన వారిని రిమాండ్ పంపుతున్నాం. కస్టడీకి తీసుకొని మరింత లోతుగా విచారణ చేస్తామని ఆమె వెల్లడించారు.

## జగ్జీవన్ రావు జయంతి వేడుకల్లో: ఈటెల,శ్రీ గణేష్







కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో బాబు జగ్జీవన్ రావు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన స్థానిక నేతలు.ముఖ్యంగా బాబు జగ్జీవన్ రావు 117 లో జయంతి ఉత్సవాల్లో స్థానిక జూబ్లీ బస్ స్టేషన్ చౌరస్తాలో ఉన్న జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఎమ్మెల్యే శ్రీ గణేష్ తో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ సిఇవో మధుకర్ నాయక్.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు గొప్ప దేశభక్తుడు, స్వాతంత్ర్య పోరాట యోధుడు, అదిగాక దళితుల హక్కుల కోసం పోరాడి, వారి అభ్యున్నతికి కోసం ఆయన జీవితాన్ని అంకితం చేసిన సంఘసంస్కర్త అని కొనియాడారు.ఓ పేద మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన బాబు జగ్జీవన్ రావు ఎన్నో అవమానాలు ఎదుర్కొంటూ దేశ ఉపప్రధానిస్థాయికి గొప్ప వ్యక్తి.ప్రత్యక్ష రాజకీయాల్లో సుమారు "50"ఏళ్ల పాటు చట్ట సభల్లో ఉండి "30"ఏళ్లు పైగా అప్పటి ప్రభుత్వంలో క్యాబినెట్ హోదాలో సేవలు అందించారు.ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివి అన్నారు.తెలంగాణలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బాబు జగ్జీవన్ రావు మార్గంలో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.గతంలో ఏ ప్రభుత్వాలు తీసుకోలేని సాహసోపేతమైన నిర్ణయం చరిత్రలో నిలిచిపోయే "ఎస్సీ వర్గీకరణను"సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చేసిందని ఆయన అన్నారు.అలాగే బడ్జెట్ లో ఎస్సీ సంక్షేమం కోసమే 13 శాతానికి పైగా 40:2 వేల కోట్ల నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, బోయిన్ పల్లి మార్కెట్ వైస్ చైర్మన్ దేవేందర్, బిజెపి నేతలు భానుక మల్లికార్జున్, బి.ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. బాబు జగ్జీవన్ రావు జయంతి కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ పాల్గొని ఆయనకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సివిల్ మెంబర్ భానుక నర్మదా, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు సదా కేశవ్ రెడ్డి, దేవేందర్, భాజపా నాయకులు పిట్ల నాగేష్, ఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ ఇంచార్జ్ ఇటుక కిషన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ 10వ తరగతి పూర్వవిద్యార్థుల సమ్మేళనం




మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ మండలం గౌడవెల్లి గ్రామంలోని రామ్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో మేడ్చల్ జిల్లా పరిషత్ హై స్కూల్1977 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులు 48 సంవత్సరాల




తర్వాత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ సందర్భంగా గురువులకు సన్మానం చేశారు 48 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషకమని పలువురు విద్యార్థులు అభిప్రాయపడ్డారు జ్ఞాపకాలను చెప్పుకొని చాలా సంతోషం వ్యక్తం చేశారు సాంస్కృత పాటలతో డ్యాన్సులతో అలరించారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అప్పం గారి నరసింహారెడ్డి పోచయ్య రవికుమార్ మల్లేష్ గిరిజ ఇందిరా కుమారి మాట్లాడుతూ 48సంవత్సరాల మేమంతా కలుసుకోవడం చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నాము ఆనాటి జ్ఞాపకాలు ఆనాటి గురువుల మర్యాదలు మాకు చెప్పినా విద్యాబుద్ధులు ఈరోజు మేము ఉన్నత స్థితిలో ఉన్నాము మాతోపాటు మాతో చదువుకున్న వారు అందరూ సంతోషంగా ఉన్నందుకు కోసం వ్యక్తం చేస్తున్నాము మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవాలని ఆశిస్తున్నాను ఈ కార్యక్రమంలో వీరేశం రామచందర్ రవీందర్ చారి మంజుల శ్రీశైలం గౌడ్ లక్ష్మారెడ్డి డివి నాగేందర్ తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## దేవతలగుట్టపై శ్రీసీతారాముల కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి

### దేవాలయ ధర్మకర్త మందాడి శివారెడ్డి



బడంగ్ పేట్ (ప్రశ్నాన్యూస్) శ్రీరామ నవమి సందర్భంగా బాలాపూర్ మండల పరిధిలోని దేవతలగుట్టపై నిర్వహించనున్న శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయబడ్డాయని దేవాలయ దర్మకర్త మందాడి.శివారెడ్డి తెలిపారు.ఆధ్యాత్మికతకు నెలవైన దేవతలగుట్ట స్వయంభూ అంజనేయస్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్న శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం హిందూ పురాణాల్లోని ఒక ముఖ్యమైన, పవిత్రమైన ఘట్టమని, ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ నవమి నాడు శ్రీరామనవమిగా జరుపుకుంటారని తెలిపారు. శ్రీరామ నవమి ప్రాముఖ్యతను వివరిస్తు లోకకళ్యాణార్థం నిర్వహించే శ్రీసీతారాముల కళ్యాణం సకలలోక సంరక్షణకు, సకల దోష నివారణకు, సర్వ సంపదలకు నిలయంగా పరిగణించ బడుతుందని, ఈ రోజున, ప్రజలు భక్తి శ్రద్దలతో ఉపవాసాదీక్ష చేపట్టి ప్రత్యేక పూజలతో కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించడం వల్ల స్వామివారి అనుగ్రహం పొందవచ్చని తెలిపారు. దేవతలగుట్టపై ఆదివారం నాడు 11.52 ని.లకు వేద మంత్రాల మద్య జరగనున్న శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం ఆనందభరిత శుభ సమయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని కనులార వీక్షించి స్వామి వారి సేవలో తరించి తీర్థ ప్రసాధాలతో పాటు అన్నప్రసాధ వితరణ కార్యక్రమంలో పాల్గోన్నాల్సిందిగా కోరారు.

# భక్తి, ప్రేమ, సత్యం, దైవత్వానికి ప్రతీక శ్రీసీతారాముల పవిత్ర కళ్యాణం



హిందు ఇతిహాసాల ప్రకారం ఎందరో దేవుళ్ల కళ్యాణ మహోత్సవానికి సంబందించిన అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. వీటిలో అత్యంత వైభవం, విశిష్టత, కేవలం శ్రీసీతారాముల కళ్యాణానికే మాత్రమే దక్కాయని పండితులు చెబుతారు. ఆగమ శాస్త్రం ప్రకారం, శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్తర ఫాల్గుణి నక్షత్ర యుక్త వైశాఖ శుద్ధ దశమి రోజున జరిగింది. అయితే గొప్ప వ్యక్తులు, అవతార పురుషులు జన్మించిన తిథి, నక్షత్రంలోనే వివాహం జరిపించాలనేది శాస్త్రాల నియమం. అందుకే శ్రీరాముడు పుట్టిన చైత్ర శుద్ధ నవమి, పునర్వసు నక్షత్రం వేళ శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా దేశవ్యాప్తంగా శ్రీ సీతారాముల కళ్యాణం జరుపుకోవడం ఆచారం.ఈ లోకోత్తర కళ్యాణం జరిగినప్పుడే లోక కళ్యాణ యజ్ఞానికి హేతువుగా నిలబడిందని శాస్త్రాలలో వివరించబడింది.

శ్రీరామ చంద్రుడు, జానకి దేవి ఇద్దరు సాధారణ వ్యక్తులు కాదు. వీరిద్దరూ యజ్ఞ ఫలితం ఆధారంగా ఆవిర్భవించారు. దశరాథ మహారాజు తన వంశం తరించడానికి పుత్ర సంతానం కోసం చేసిన యాగం ఫలితంగా శ్రీరాముడు జన్మిస్తాడు. అదే సమయంలో యజ్ఞం నిర్వహించేందుకు యాగశాల కోసం భూమిని తవ్వుతున్న జనకుడికి నాగేటి సాలులో లభించిన యజ్ఞ ప్రసాదమే సీతమ్మ తల్లి.శ్రీరామ నవమి రోజున రామ అనే నామాన్ని ఉచ్చరించడం వల్ల మన నోటి లోపల ఉండే పాపాలన్నీ తొలగిపోయి ఆ నామ ఉచ్చారణతో ఉద్భవించిన అగ్గిలో దహించుకుని పోతుందని పండితులు చెబుతారు. రామ అనే రెండక్షరాల్లో 'మ' అనే అక్షరాన్ని పలికినప్పుడు మన పెదాలు మూసుకుంటాయి. దీంతో బయట కనిపించే లోపాలు లోపలికి ప్రవేశించలేవు. అందుకే రామ భక్తులందరు రాముడిని స్మరించుకుని రామనామ సంకీర్తనతో సుఖ సంతోషాలను పొందుతారు.

### శ్రీసీతారాముల పవిత్ర వివాహ ప్రాముఖ్యత

వేద సంప్రదాయంలో, శ్రీరాముడు పదహారు గొప్ప సద్గుణాల యొక్క స్వరూపంగా, వ్యక్తిత్వంగా, కుమారుడిగా, సోదరుడుగా, భర్తగా, పాలకుడిగా ఆదర్శంవంతునిగా పరిగణించబడ్డాడు. శ్రీరాముడు, సీతదేవి ఆదర్శవంతమైన వివాహ జీవితాన్ని ఎలా గడపాలో సూచిస్తుంది. వారు కష్టసుఖాలలో సమానంగా కలిసి ఉండి ఆదర్శంగా విడదీయరాని బందంగా జీవించారు. పురాతన హిందూ ఇతిహాసాలలో వివరించిన శ్రీసీతారాముల వివాహ శైలి (కల్యాణం) నేటి హిందూ వివాహాలకు ఆదర్శప్రాయం. రాముడు వసంత వర్షాలను తెస్తాడని, భూమి తల్లికి జన్మించిన తల్లి సీతమ్మ ప్రపంచాన్ని పోషించేందుకు పంటలు పండించడానికి సారవంతమైన భూమిని ఇస్తుందనే నమ్మకంతో లోక కళ్యాణార్థమై భూమిపై ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా జీవించాలని ప్రతి సంవత్సరం శ్రీసీతారామ కళ్యాణం నిర్వహిండం సంప్రదాయంగా వస్తున్న ఆచారం. ఈ వివాహ వేడుకలో దైవిక జంటకు బట్టలు సమర్పించడం అంటే మోక్షాన్ని లేదా జీవిత మరణ చక్రం నుండి విముక్తిని కోరుతు మన మర్త్య శరీరాలను (బట్టలు) దేవదేవునికి సమర్పించడాన్ని సూచిస్తుందని విస్వాసం. ప్రపంచ వ్యాప్తంగా ఆనందం, శాంతిని తీసుకురావడానికి శ్రీసీతారాముల కళ్యాణం నిర్వహిస్తారు. శ్రీసీతారామ కళ్యాణం భక్తి, దైవత్వానికి ఒక గొప్ప ఉదాహరణ, ఇది భక్తులకు ఆనందం,సంతోషం కలిగిస్తుంది. ఈ కళ్యాణం వేడుక (దైవిక కలయిక) సీతామాత (వ్యక్తిగత జీవుడు), శ్రీరాముడు (సర్వోన్నతుడు) భక్తి ద్వారా ఐక్యతను సూచిస్తుంది. జీవుడు భక్తి ద్వారా లేదా భగవంతుని పట్ల అవిచ్ఛిన్న ప్రేమ ద్వారా మాత్రమే ఆత్మతో ఐక్యం కాగలడు. మన ఏకత్వాన్ని తిరిగి కనుగొనడమే మన మానవ జన్మ యొక్క అన్ని ఆనందాలకు, నెరవేర్పుకు, ఉద్దేశ్యానికి మూలం. హిందువులకు ఎంతో పవిత్రమైన శ్రీసీతారాముల కళ్యాణం భక్తి, ప్రేమ, సత్యానికి ప్రతీకగా నిలిచింది.



శ్రీరామ నవమి శుభాకాంక్షలతో
రవికుమార్ సంతోజు
బడంగ్ పేట్, రంగారెడ్డి

# ఆర్గురు అదృశ్యం, అంతుచిక్కని కారణం

- స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన మిస్సింగ్ కేసు- హైదరాబాద్ లో మాయం, విజయవాడలో ప్రత్యక్షం, ఆపై సమాచారం నిల్
- బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు అదృశ్యమైన్నట్లు ఫిర్యాదు









కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) రెండు తెలుగు రాష్ట్రాల్లో క్రైం లు పోలీసులకు సవాల్ గా మారుతుంది.ఈ మధ్య కాలంలో జరుగుతున్న నేరాలు నగర ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుంది.కొంతమంది సైకోలు గా మారి అమాయకుల ప్రాణాలను కేంద్ర బిందువు అవుతున్నారు.మరి కొందరైతే క్షణికావేశంలో చోటు చేసుకున్న సంఘటనలు మరిచి పోకుండా అంతం చేయాలనే ఆలోచనతో ఆవేశపూరిత నేరాలు చేస్తూ కటకటాల పాలౌతున్నారు.కానీ నేరస్తులు ఎంత పెద్ద నేరం చేసిన తెలంగాణ పోలీసులు చాలా తెలికగాచిక్కు ముడి ఇప్పెస్తారు.

మరో విషయం ఏమిటంటే ఈ మధ్య సినిమా, యూట్యూబ్ వీడియోలు రెగ్యులర్గా ఫాలో అవుతూ నేరాలు ఘోరాలు చోటు చేసుకుంటూనాయని మానసిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎదేమైనా జంటనగరాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు పదె పదె చెబుతుంటారు. ఎదైనాఅనుమానం ఉంటే వెంటనే "100"కి సమాచారం ఇస్తే జరగబోయే ప్రమాదాన్ని ఆపొచ్చు.ప్రజలు నివసించే పరిసరాల్లో అది కాలనీ, బస్తీ తేడాలేకుండా అందరూ ఒక్కటై "నిఘా నేత్రాలకు"పెద్ద పీఠం వెయ్యాలి. ఈనేపథ్యంలో బోయిన్ పల్లి ఠాణా పరిధిలో ఒకే కుటుంబానికి చెందిన ఆరు మంది వ్యక్తులు అదృశ్యం అయ్యారు. అదృశ్యమైన వారిలో ఇంటి పెద్ద మహేష్, ఆ కుటుంబ సభ్యులు ఇమ్లిబన్ బస్ స్టాప్ నుండి విజయవాడకు వెళ్లినట్లు పోలీసులు చెబుతున్నట్లు మహేష్ సోదరుడు నరేష్ తెలిపారు. కుటుంబ సభ్యుల మధ్య ఎలాంటి తగాదాలు లేవని అన్నారు.మహేష్ కుమారుడికి గుండెలో సమస్య ఉన్నట్లు గత కొన్నాళ్లుగా ఆసుపత్రుల చూట్టూ తిరుగుతున్నట్లు తెలిపారు.కుటుంబం అంతా కలిసి బాబు అనారోగ్య పరిస్థితి నుండి మెరుగుపడాలని తీర్థయాత్రకు వెళ్లి ఉండవచ్చని భావిస్తున్నట్లు సోదరుడు నరేష్ తెలిపారు.న్యూ బోయిన్ పల్లి ఏడుగుళ్ల సమీపంలో నివాసం ఉండే మహేష్,ఉమా దంపతులు తమ ముగ్గురు పిల్లలతో పాటు సంధ్య అనే మరొక కుటుంబ సభ్యురాలు కూడా అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు.మహేష్ బోయిన్ పల్లిలో ఉన్న పంపు హౌస్(నీటి సరఫరా) కేంద్రంలో ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన బిక్షపతి సోదరి ఉమా వాళ్ళ ఇంటికి నిన్న ఉదయం వెళ్ళింది.మహేష్ ఉమా దంపతులు తమ పిల్లలైన రిషి, చైతు,శివన్ లతో పాటు సంధ్యను కూడా తమతోపాటు బయటకు తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు.ఆరు మంది కుటుంబ సభ్యులు బయటకు వెళ్లిన్నట్లు ఇంటి యజమాని ఫిర్యాదుదారుడు బిక్షపతి కి చెప్పినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఒకేసారి ఆరు మంది కుటుంబ సభ్యులు ఇంటి నుండి బయటకు వెళ్లి ఆటో బుక్ చేసుకుని బోయిన్ పల్లి నుండి ఇమ్లీబన్ బస్ స్టాప్ వరకు వెళ్లిన్నట్లు సిసీ కెమెరాల్లో పోలీసులు గుర్తించారు. ఇమ్లీబన్ బస్ స్టాప్ నుండి ఈ ఆరు మంది ఎటు వెళ్లారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.అదృశ్యం కింద కేసు నమోదు చేసుకున్న బోయిన్ పల్లి పోలీసులు సీసీ కెమెరాలు ఆధారంగా ఆరు మంది కుటుంబ సభ్యుల ఆచూకీ గుర్తించేందుకు రెండు బృందాలుగా ఏర్పడి సెర్చింగ్ చేస్తున్నారు.కానీ విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ కుటుంబం ఐదు రోజుల క్రితమే అదృశ్యమైన్నట్లు సమాచారం. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన మిస్సింగ్ కేసును బోయిన్ పల్లి పోలీసులు ఎలా ఈ కేసును ఛేదిస్తారో వేచి చూడాల్సిందే !

# రాములోరి కళ్యాణానికి ముస్తాబైన వేములవాడ రాజన్నాలయం

- పట్టణమంతా

### సంతరించుకున్న ఆధ్యాత్మిక శోభ







**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** నేడు ఆదివారం "శ్రీరామ నవమి" వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్న నేపథ్యంలో వేములవాడ రాజన్న ఆలయం అత్యంత సుందరంగా ముస్తాబైన నేపథ్యంలో వేములవాడ పట్టణమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకొంది. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆలయ ఈఓ వినోద్ రెడ్డి ఆలయ అధికారులతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.ఈ నేప5ఈఓ వినోద్ రెడ్డి మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకల సౌకర్యాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు, ప్రతీ ఏటా హరిహర క్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకలను నిర్వహించేందుకు ఆలయ,అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు కృషి చేయాలని కోరారు.

## భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను

# ఘనంగా నిర్వహించాలి

- రెండు సీట్లతో శ్రీకారం చుట్టిన భాజపా...!
- నేడు దేశాన్ని పాలించే స్థాయిలో...!!
- భాజపా పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్



వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్ లో శనివారం భాజపా పట్టణ అధ్యక్షులు డాక్టర్ రాపెల్లి శ్రీధర్ అధ్యక్షతన నేడు ఆదివారం "భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం" సందర్భంగా సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతు 1980 లో స్థాపించిన భారతీయ జనతా పార్టీ తొలుత కేవలం రెండు ఎంపీ సీట్లతో ప్రారంభమైన యాత్ర ప్రస్తుతం దేశాన్ని పరిపాలించే స్థాయిలో ప్రజల మన్ననలు పొందుతుందని, భాజపా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వారం రోజులపాటు వేడుకల కార్యక్రమాలు జరుపుకోవాలని, ప్రతీ బిజెపి కార్యకర్త ఇంటిపై భాజపా కాషాయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.భాజపా ఔన్నత్యాన్ని, భాజపా అవలంబిస్తున్న ఉత్తమ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకెళ్లేందుకు ప్రతీ భాజపా కార్యకర్త కృషి చేయాలని కోరారు. అనంతరం ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ భాజపా ఆవిర్భావం నుంచి కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు కేవలం బిజెపి పార్టీలోనే సరైన గుర్తింపు ఉంటుందన్నారు. అలాగే ప్రతి కార్యకర్త భాజపా అవతరణ దినోత్సవ ఉత్సవాలను వారం రోజుల పాటు ఘనంగా జరుపుకోవాలని,ఈ వేడుకల్లో భాజపా శ్రేణులు, ప్రజలందరూ పాల్గొనేలా కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లిఖార్జున్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, పిన్నింటి హనుమాండ్లు, సంటి అంజిబాబు, కార్యక్రమ కన్వీనర్ బుర్ర మనీష్ గౌడ్, కటుకం శ్రీనివాస్, అన్నం నర్సయ్య, బోనాల శివ, యువ మోర్చా అధ్యక్షులు యశ్వంత్, సాయి, నాంపల్లి లక్ష్మణ్, లక్ష్మీరాజం, సగ్గు రాహూల్, జవ్వాజి శేఖర్, శంకర్, నామాల శేఖర్, వెంకటేష్, నరేష్, రేగుల శ్రీకాంత్, అన్ని బూత్ ల అధ్యక్షులు, భాజపా శ్రేణులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## రాజన్న గోశాల,అన్నదాన ట్రస్ట్ కు విరాళమందించిన హైదరాబాద్ వాస్తవ్యులు



వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ని శనివారం హైదరాబాద్ కు చెందిన మదికంటి సృజన్- స్వాతి దంపతులు శనివారం స్వామి వారిని దర్శించుకొని, స్వామి వారి గోశాలకు రూ.1 లక్ష, అన్నదానం ట్రస్ట్ కు రూ.1.50 లక్షలు,స్వామివారికి రూ.63,638 విరాళంగా రూ.3.13,638 విలువగల చెక్కును ఆలయ ఈఓ వినోద్ రెడ్డికి అందజేశారు.వారి వెంట ఆలయ అకౌంట్స్ అధికారి ఆగం రావు ఉన్నారు.

## రాజన్న ఆలయ అన్నదాన ట్రస్టు కు నిమిషకవి శ్రీకాంత్-స్రవంతి దంపతుల విరాళం

- రూ.1,41,116 విలువగల చెక్కు అందజేత



వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ మండలం, చింతలఠాణా వాస్తవ్యులు నిమిషకవి శ్రీకాంత్- స్రవంతి దంపతులు శనివారం కుటుంబ సమేతంగా రాజన్నను ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్శించుకున్నారు. దర్శనం అనంతరం స్వామివారి అన్నదాన ట్రస్టు కొరకు రూ.1,41,116 విలువగల చెక్కును అలయ ఏ ఈ ఓ జయకుమారి కి అందజేసి రశీదు పొందారు.వారి వెంట ఆలయ అకౌంట్స్ అడ్వైజర్ ఆగం రావు ఉన్నారు.

## కేఎల్లార్, జయశంకర్ చౌరస్తా, రాఘవేంద్ర నగర్ కాలనీలకు బస్సు సౌకర్యం

మేనేజర్ సుధాకర్



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ పట్టణంలోని కేఎల్లార్, జయశంకర్ చౌరస్తా నుంచి సికింద్రాబాద్ కు నూతన బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందని మేడ్చల్ ఆర్టీసీ డిపో మేనేజర్ సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్ రామారావు తెలిపారు. ఇటీవల కేఎల్లార్, జయశంకర్ చౌరస్తా, రాఘవేంద్ర నగర్ కాలనీలకు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం ఇవ్వడంతో స్పందించిన ఆర్టీసీ అధికారులు బుధవారం నుంచి ప్రతిరోజూ ఉదయం 8.40, 9.10 టైమింగ్ లో బస్సులు నడపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ముంపు గ్రామాల ప్రజలకు

# అండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

- ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్ - ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పనులు ప్రారంభం





వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామంలో ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పథకం లో భాగంగా 100 రోజుల పని కల్పించడానికి ఫిష్ ఫండ్ ల (చేపల కుంట ) పనులను ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపు గ్రామాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని,మిడ్ మానేరు ప్రాంతంలోనే ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి కల్పించాలని సంబంధిత ఇంజనీర్లతో మాట్లాడి,సదరు విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వారికి ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించడం జరుగుతుందన్నారు.ఉపాధిహామీ పథకం లో భాగంగా శనివారం సుమారు 3500 మంది ఉపాధి హామీ లబ్ధిదారులకు 100 రోజుల పని కల్పించడం జరుగుతుందని అన్నారు.ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ముంపు గ్రామాల ప్రజల ఉపాధి కల్పన లక్ష్యంగా పని చేస్తున్నారని కొనియాడారు.

## బాబు జగ్జీవన్ రామ్ ఆశా సాధన కోసం

# ప్రతి ఒక్కరు కృషి చేయాలి కుండ భానుచందర్

- ప్రతి ఒక్క యువత మహనీయుడు మార్గంలో నడవాలి
- గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో ఘనంగా బాబూ జగ్జీవన్ రావు 118 వ జయంతి వేడుకలు



మేడ్చల్( ప్రశ్న న్యూస్) బాబు జగ్జీవన్ రామ్ ఆశా సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, ఐదవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కుండ భానుచందర్ అన్నారు. గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుండ భానుచందర్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు కుండా భానుచందర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. దళిత పీడిత వర్గాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి చట్టాలను అమలు చేసిన గొప్ప నాయకుడు అని భానుచందర్ కొనియాడారు. భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రిగా దేశానికి ఎన్నో సేవలు చేశారని కూడా ఆయన గుర్తు చేశారు. భారత రాజ్యాంగాన్ని పార్లమెంట్లో అమలుపర్చడం కోసం కూడా బాబు జగ్జీవన్ రామ్ ముఖ్య పాత్ర పోషించారన్నారు. ఉప ప్రధానిమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో రైతు చట్టాలను, మహిళా చట్టాలను తీసుకొచ్చిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని భానుచందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా యాదవ్, గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్, కాంగ్రెస్ పార్టీ పురపాలక అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మల్లిఖార్జున్, హేమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెపల్లి సుధాకర్, మధుసూదన్ రెడ్డి, బీజేపీ నాయకులు కిషన్, నాగరాజ్, బీఆర్ఎస్ నాయకులు సంజీవ గౌడ్, కృష్ణ రెడ్డి, నరహరి, ఎమ్మార్పీఎస్ నాయకులు డప్పు నర్సింగ్ రావు, డప్పు మహేష్, ముక్కిడిగాళ్ల మహేష్, చింటూ, శివ తదితరులు పాల్గొన్నారు

## ముక్కంటి సేవలో...సిద్దిపేట జిల్లా జడ్జి,

# ఎండోమెంట్ అదనపు కమీషనర్

- స్వస్తి వేదోక్త స్వాగతం పలికిన రాజన్నాలయ అర్చకులు





వేములవాడ, (ప్రశ్న న్యూస్) దక్షిణ కాశీగా పేరు గాంచిన, ప్రసిద్ధ శైవక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయానికి విచ్చేసిన శనివారం సిద్దిపేట జిల్లా న్యాయమూర్తి సాయి రమాదేవి, దేవాదాయ శాఖ అదనపు కమీషనర్ జ్యోతి లకు ఆలయ అర్చకులు స్వస్తి వేదోక్త ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు ఇరువురు స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేయగా, ఆలయ కార్యనిర్వహణాధికారి వినోద్ రెడ్డి స్వామివారి లడ్డూ ప్రసాదం అందజేశారు.

వారి వెంట ఏఈఓ లు బ్రహ్మన్నగారి శ్రీనివాస్, అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, శ్రీకాంతాచార్యులు, ఆలయ ఇన్స్పెక్టర్ రాజేందర్, తదితర ఆలయ సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు

# సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ పంపిణి



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) సమాజానికి సేవ చేయడంలో రాందేవ్ ఆసుపత్రి మరో ముందడుగు వేసింది. నేటి బాలలే రేపటి పౌరులన్న మహాత్మా గాంధీ నినాదంతో "రాందేవ్ ఆసుపత్రి" "కార్నర్ స్టోన్" అనే సాఫ్ట్ వేర్ సంస్థ సంయుక్తంగా శుక్రవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలకు ఉచితంగా సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ఇచ్చారు. రిక్షా పుల్లర్స్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు సుమారు 200 మంది పాల్గొని ఈ సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు విక్రం దేవ్ మాట్లాడుతూ నేటి బాలికలను ఆరోగ్యవంతంగా పెంచితే భవిష్యత్ తరాలు, సమాజం ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతాయన్నారు. పేషెంట్ కి ప్రాణాపాయ స్థితి లో కృత్రిమం గా శ్వాస ను అందించే వెంటిలేటర్ మానిటర్ తో కలిపి రూ. 24 లక్షల రూపాయలను కార్నర్ స్టోన్ సంస్థ ఆసుపత్రికి విరాళం ప్రకటించిందన్నారు. అనంతరం మీరా రావు మాట్లాడుతూ సమాజంలో నిరుపేదమహిళలు స్త్రీ సాధికారతను సాధించాలని సూచించారు. సాఫ్ట్ వేర్ సంస్థ నిర్వాహకులు అభిషేక్ గుప్త మాట్లాడుతూ రాందేవ్ రావు ఆస్పత్రి యాజమాన్యం చేస్తున్న అనేక వైద్య, సామాజిక సేవలకు అభినందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులను అభిషేక్ గుప్తా ఘనంగా సన్మానించారు. ఆస్పత్రి ఎండి డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ప్రోగ్రామ్ ను ప్రతి బుధ, శని వారాలలో ఆసుపత్రిలో నిర్వహిస్తున్నామన్నారు. సర్వైకల్ క్యాన్సర్ ను నివారించడంలో రాందేవ్ ఆసుపత్రి గత రెండు సంవత్సరాలుగా కృషి చేస్తుందన్నారు. వ్యాక్సినేషన్ అనేది ప్రాథమిక నివారణ అని, హెచ్ పి వి కోర్టెస్ట్ అనేది రెండో నివారణ వీటి మీద కూడా అతి తక్కువ రుసుముతో అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. నిరుపేదల ఆరోగ్యానికి అయ్యే అధిక ఖర్చులను నివారించడానికి రాందేవ్ రావు ఆసుపత్రి ఎప్పుడు తన వంతు కృషి చేస్తుందన్నారు. అనంతరం డాక్టర్ ఛాయాదేవి మాట్లాడుతూ రాందేవ్ రావు ఆసుపత్రిలో పనిచేయడం నాకు ఎంతో మానసిక ఆనందాన్ని ఇస్తుందన్నారు. రాందేవ్ రావ్ ఆస్పత్రిలో ఇలాంటి మంచి కార్యక్రమం జరగడం చాలా ఆనందంగా ఉందని ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావులు అన్నారు. ఉషశ్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్నర్ స్టోన్ సాఫ్ట్ వేర్ సంస్థ నిర్వాహకులు అభిషేక్ గుప్తా, కిరణ్ తనికెళ్ళ, భార్గవి, కె నిశిల్, పవన్,కోర్ కమిటీ సభ్యులు హర్ష పీటర్ జై కార్య, సాయి మహేష్, ప్రణీత కిరణ్ వెంకటేష్ సందీప్ హరీష్, దేవేంద్ర నికిత, హరి చైతన్య మనోహర్, నందిని తో పాటు టీం సభ్యులు పాల్గొన్నారు.

### మంథని మండలం గుమ్మనూర్ (లక్ష్మిపూర్) గ్రామం లో

## సన్న బియ్యం పథకం ప్రారంభం .



మంథని ( ప్రశ్న న్యూస్) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం మంథని మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ప్రారంభమైంది ఈ సందర్భంగ లక్ష్మీపూర్ గ్రామస్తుల కండ్లలో ఆనందాలు వెల్లి విరిశాయి. వారు మాట్లాడుతూ తెలంగాణ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్లశ్రీధర్ బాబు గారి ఆలోచన విధానంతో పుట్టుకొచ్చిన సన్నబియ్యం పథకం అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి తెలంగాణ పౌరసరపరాలశాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి అలాగే మంత్రి శ్రీధర్ బాబు కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ అంటేనే సంక్షేమం. సంక్షేమం అంటేనే కాంగ్రెస్ ఈ విషయంలో కాంగ్రెస్కు ఏ పార్టీ సాటి రాదు అని మాజీ సర్పంచ్ బందెల లావణ్య రామస్వామి మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ గ్రామ శాఖ ఉప అధ్యక్షులు సుంకరి బొందలు కాంగ్రెస్ కార్యకర్తలు దాసరి రాకేష్, బందెల సంపత్, రవి,కొమురయ్య, మొగిలి, చంద్రయ్య, లక్ష్మి పూర్ గ్రామ ప్రజలు, పాల్గొని పోనగంటి రమేష్ మాజీ వార్డ్ మెంబరు ఆధ్వర్యంలో, కార్యక్రమాన్ని విజయవంతము చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విజ్ఞాన్ జ్యోతి గ్రామర్ హై స్కూలు లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలలో పాల్గొన్న ఏ సి పి వెంకటేశ్వర్లు



ఉప్పల్( ప్రశ్న న్యూస్) హబ్సిగూడ డివిజన్, రామంతపూర్ లోని వెంకట్ రెడ్డి నగర్ లో గల విజ్ఞాన్ జ్యోతి గ్రామర్ హై స్కూల్ లో యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేట్స్ డే వేడుకలు, అంగరంగ వైభవంగా ,ఆటపాటలతో, డ్యాన్స్ స్టెప్పులతో తల్లిదండ్రులను మంత్రముగ్ధులను చేశారు. ఈ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసిపి చిలుకూరు వెంకటేశ్వర్లు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన కావించి, చిన్నారులకు సర్టిఫికెట్స్ ,మెడల్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా చిలుకూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలను క్రమశిక్షణతో పట్టుదలతో చదివించాలని, విద్యాబుద్ధులు నేర్పించాలని, రేపటి భావితరానికి మార్గదర్శకులుగా, తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల పాత్ర కీలకమని తెలిపారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఏమి కావాలో ఈరోజే ప్లాన్ చేసుకొని, ప్రతిరోజు దాని మీదనే దృష్టి పెట్టాలని కష్టపడి చదివి ,మంచి మార్కులు తెచ్చుకొని, తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ఎప్పటికీ మర్చిపోవద్దని, ఉన్నతమైన వ్యక్తిగా తయారు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వేములకొండ సోమశేఖర్ గౌడ్ ,ప్రిన్సిపల్ రేణుక ఉపాధ్యాయులు శ్రీలత, ఉమా, దమయంతి, కృష్ణవేణి, మానస, స్వాతి అంబికా, చందన, శ్రీనివాసరావు, నరసింహ, నవనీత, అరుణ, మమత, సమీనా, జ్యోతి, నాగలక్ష్మి, మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయమే బాపు జగ్జీవన్ రామ్ ఆశయం

### -ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సామాజిక న్యాయమే బాపు జగ్జీవన్ రామ్ ఆశయమని దళిత చైతన్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ అన్నారు. బాబు జాగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాలలో జగ్జీవన్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన దేశ ప్రజల కోసం చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా ఇండియా - పాకిస్తాన్ యుద్ధం జరిగినప్పుడు ఆయన రక్షణ శాఖ మంత్రిగా ఉండి కీలక పాత్ర వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర జ్యోతి, లలిత, విజయలక్ష్మి, శ్వేత ,సంగీత ,ప్రవళిక ,మనీష్, మనోజ్ ,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### ముషీరాబాద్ డిపోలో నివాళులు అర్పించిన మేనేజర్ సురేందర్



హైదరాబాద్( ప్రశ్న న్యూస్) ముషీరాబాద్ డిపో లో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ వన్ రామ్ జయంతి సందర్భంగా డిపో మేనేజర్ సురేందర్లి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.సమాజం లో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర సమరయోధులు, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా రాజ్యాంగ నిర్మాణంలో పలు కీలక కమిటీల్లో విశేష కృషి చేశారని తెలిపారు. సామాజిక న్యాయానికి పాటుపడ్డ బాబు జాగ్జీవన్ రావు ఆశయాలను అందరం ముందుకు తీసుకు వేళ్ళాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ కళ్యాణి( ట్రాఫిక్) మెకానికల్ ఇంజనీర్ చందర్, అసిస్టెంట్ మేనేజర్ ( పర్సనల్ ) జ్యోతికరాణి, అధికారులు, ఉద్యోగులు ఆయన సేవలను స్మరించుకున్నారు. కండక్టర్, డ్రైవర్, గ్యారేజ్ సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహనీయులకు పార్టీలుండవని చాటి చెప్పాం...

- దళితుల ఆకలి తీర్చిన మహనీయుడు జగ్జీవన్‌రాం
- మహనీయుల విగ్రహాలను అపహస్యం చేస్తున్న ఎమ్మెల్యే
- 15నెలలైనా ఒక్క విగ్రహం పెట్టలే...చరిత్ర చెప్పడం లేదు
- మన కోసం ఆలోచన చేసేదెవరు...దగా చేసేదెవరని చర్చించాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని (ప్రశ్న న్యూస్) దేశంలో తెలంగాణా రాష్ట్రంలో మహనీయులకు కులాలు మతాలు పార్టీలు ఉండవనేది నియోజకవర్గంలో 2014లో తాను ఎమ్మెల్యే అయిన తర్వాత చేసి చూపించిన చరిత్ర తనకే దక్కిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. దేశ మాజీ ఉపప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్‌రాం జయంతిని పురస్కరించుకుని మంథని పట్టణంలోని జగ్జీవన్‌రాం విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నా దళితుల ఆకలి తీర్చిన మహనీయుడిగా చూసి విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. డాక్టర్ బీఆర్ఎస్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పునికి పుచ్చుకుని రాజ్యాంగాన్ని అనుసరించి దళితుల ఆకలి తీర్చాడని ఆయన గుర్తు చేశారు. అలాగే మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నర్సింహరావు విగ్రహాన్ని సైతం ప్రతిష్టించామని తెలిపారు. అయితే ఈనాటికి మహనీయుల విగ్రహాలను మంథని ఎమ్మెల్యే అపహస్యం చేస్తున్నాడని, పుట్ట మధు పెట్టించిన విగ్రహాలను ఎవరూ ముట్టుకోవద్దని, తాకద్దని ఆదేశాలిస్తున్నాడని ఆయన ఆరోపించారు. గత ఏడాది ఎన్నికల సమయంలో ఓట్ల కోసం తాము పెట్టిన విగ్రహం వద్దే టెంట్ వేయించి కాంగ్రెస్ పార్టీలోని దళిత బిడ్డలతో గొడవ పెట్టించాడని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేను నెలలు గడుస్తున్నా నియోజకవర్గంలో ఒక్క మహనీయుడి విగ్రహం ఏర్పాటు చేయకపోగా కనీసం వారి చరిత్రను కూడాచెప్పడం లేదని విమర్శించారు. వందల ఏండ్ల క్రితం మన వర్గాల కోసం ఎవరు ఆలోచన చేసిండ్లని, ఈనాడు



మనల్ని మోసం, దగా చేస్తుంది ఎవరని చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. పవిత్రమైన ఓటు తీసుకుని మన కోసం ఒక్క శాతం కూడా ఆలోచన చేయడంలేదన్నారు. కేవలం ఒక పథకం, ఒక అభివృద్ధి పని చేసి వాటిని చూసి బతకమంటున్నారని ఆయన అన్నారు. 1800ఏండ్ల క్రితమే మన చదువుల గురించి ఆలోచన చేసిన మహనీయుడు జ్యోతిరావుపూలే అని, ప్రతి మనిషికి ఓటు హక్కు ఉండాలని, రాజ్యాంగం ద్వారా మనకు ఓటు హక్కు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన వివరించారు. ఇలాంటి మహనీయుల చరిత్రను తెలుసుకోకపోవడం మూలంగానే నేటి వరకు వంగి వంగి దండాలు పెడుతున్నామని ఆయన ఎద్దేవా చేశారు. అగ్రవర్ణాల్లోని పేదలు అన్నింటికి అర్హత ఉన్నా ఒక్క కుటుంబం చేతిలో అణిచివేతకు గురవుతున్నారని, సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అణిచివేతకు గురతవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలు, కులాలు, మతాలతో సంబంధం లేదని, మన కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయుల గురించి చర్చ జరుగాలన్నారు. మన ఓట్లతో ఒక్క కుటుంబం బాగుపడుతాందని, 78ఏండ్లుగా మన గురించి ఆలోచన చేయని ఆ కుటుంబం గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మాసం మహనీయుల మాసమని, గత ఏడాది మహనీయుల దీక్ష తీసుకోవడం జరిగిందని, ఈసారి కూడా ఈ నెల 11న మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా అంబేద్కర్ జయంతి వరకు దీక్ష తీసుకోవడం జరుగుతుందని, బహుజనులు డ్రెస్‌కోడ్‌తో దీక్షలా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. మహనీయుల చరిత్రను తెలుపాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, ముఖ్యంగా బలహీనవర్గాలపై ఉందన్నారు. తనపై ఎన్ని కుట్రలు చేసినా మాజీసీఎం కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలో చైతన్యం కోసం, ప్రజాస్వామ్యం కాపాడటం కోసం పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# ఈనెల 12న ఉత్తమ జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు

- 100 మంది అక్షరయోధులకు ఘన సన్మానం
- 12న తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఉగాది పురస్కారాలు ప్రదానోత్సవం
- ముఖ్య అతిథులుగా మాజీ సీజేఐ ఎన్వీరమణ
- తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు వెల్లడి
- రెండు తెలుగు రాష్ట్రాల నుంచి తెలుగు జర్నలిస్టులు వేలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి.








విజయవాడ ( ప్రశ్న న్యూస్) అక్షరాస్త్రాలతో సమాజాన్ని చైతన్య పరిచే బృహత్తర బాధ్యతను నిర్వర్తిస్తున్న జర్నలిస్టులకు ' ఉత్తమ తెలుగు జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు' అందించి, గౌరవించాలని 'తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం నిర్ణయించిందని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల నుండి 100 మంది ఉత్తమ జర్నలిస్టులకు ఈ నెల 12 తారీఖున విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పురస్కారాలు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భారత సుప్రీంకోర్టు 48వ ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకట రమణ ముఖ్య అతిథిగా హాజరై తన స్వహస్తాలతో పురస్కారాలు అందజేయనున్నట్లు మేడవరపు రంగనాయకులు తెలిపారు. విశిష్ట అతిథిగా రాష్ట్ర మంత్రి, ప్రముఖ సినీ నటుడు, నిర్మాత, పలువురు ప్రముఖులు హాజరవుతున్నట్లు వివరించారు. 2024 లో 45 మంది, 2025 లో 45 మంది, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేకంగా 10 పురస్కారాలు అందిస్తున్నామన్నారు. గత ఏడాదికి సంబంధించి ఉత్తమ జర్నలిస్టులను గతంలోనే ప్రకటించామని, ఈ ఏడాది 25 విభాగాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లోని ఒక్కో ఉమ్మడి జిల్లా నుండి ఒకరిని ప్రతిభ, అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేశాం అన్నారు. ఎంపిక కాబడ్డ వారికి రూ. 5వేలు నగదుతో కూడిన పురస్కారం, ప్రశంసాపత్రం, రూ. 20 లక్షల ప్రమాద బీమా అందజేయనున్నట్లు వెల్లడించారు. అక్షరాన్నే నమ్ముకుని ఎన్నో ఏళ్లుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్న వారికి ఇటువంటి ప్రోత్సాహం ఎంతగానో ఉత్తేజాన్నిస్తుందని, వృత్తి పట్ల మరింత నిబద్ధతను, అంకిత భావాన్ని పాదుకొల్పడానికి దోహదపడుతుందని ఆశిస్తున్నామన్నారు. జర్నలిస్టు సంఘాలంటే పోరాటాలకు, సంక్షేమ కార్యక్రమాలకు మాత్రమే పరిమితమయ్యే మూస ధోరణికి పరిమితం కాకుండా జర్నలిస్టులను వృత్తిపరంగా ప్రోత్సాహించే వినూత్న కార్యక్రమానికి తమ తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం శ్రీకారం చుట్టడం సంతోషదాయకం అన్నారు. పురస్కారాలు అందుకున్న వారిలో అన్ని రకాల పత్రికల్లో, మీడియాలో పనిచేస్తున్న వారు, పలు జర్నలిస్టు సంఘాలకు చెందిన వారు ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు. జర్నలిస్టు ప్రతిభే ప్రామాణికంగా, అత్యంత పారదర్శకంగా పురస్కార గ్రహీతలను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలోనూ విశేష ఆదరణ పొందుతున్న తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం సభ్యులు, రాష్ట్ర, జిల్లా నాయకులు భారీగా తరలిరావాలని ఈ కార్యక్రమం విజయవంతంలో పాలుపంచుకోవాలని కోరారు. జర్నలిస్టులను గౌరవించడం అంటే మనల్ని మనం గౌరవించుకోవడమేనని, కావున జర్నలిస్టు సంఘాలకు, ప్రాంతాలకు, పత్రికలకు అతీతంగా ప్రతి ఒక్కరూ హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మేడవరపు రంగనాయకులు విజ్ఞప్తి చేశారు.

# పేదలకు సన్నబియ్యం పంపిణీ

# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం

- దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో అమలు హర్షణీయం
- కాంగ్రెస్ పార్టీ 21 వ వార్డు ఇంఛార్జి : కోయల్కార్ మస్తాన్





వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ మున్సిపల్ పరిధిలోని 21 వ వార్డులోని చౌకధరల దుకాణం లో శనివారం కాంగ్రెస్ పార్టీ 21 వ వార్డు ఇంఛార్జి కోయల్కార్ తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఉచిత సన్న బియ్యం పంపిణీ"కి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మకమైన నిర్ణయమని, దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రం లో అమలు చేయడం హర్షమీయమని కోయల్కార్ మస్తాన్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వానికి ప్రజల పక్షాన సీఎం రేవంత్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వస్తాద్ కృష్ణ ప్రసాద్, దైత కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూర దేవయ్య, తదితర నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నగరంలో అడుగంటిన భూగర్భజలాలు

**- సిసి రోడ్లతో భూమిలోకి ఇంకని వర్షపు నీరు**

**- ఇంకుడు గుంతల ఏర్పాటులో ప్రభుత్వం విఫలం**

**- అపార్ట్మెంట్లలో ఎక్కడ కనిపించని ఇంకుడు గుంతలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నగర అభివృద్ధి పేరుతో కాంక్రీట్ జంగల్ గా మార్చి ఎక్కడపడితే అక్కడ సిసి రోడ్లు వేయడంతో నీ కొడుకు గుంతలు మరిచిపోవడం ఇప్పుడు ప్రజలకు శాపంగా మారుతుంది. హైదరాబాద్ అభివృద్ధి వేగంగా జరుగుతున్నప్పటికీ దీని ప్రభావం భూగర్భ జలాలపై తీవ్రంగా పడింది. ఇటీవల జలమండలి జరిపిన ఒక సర్వేలో హైదరాబాద్ పరిధిలోని చాలా ప్రాంతాల్లో భూగర్భ జలాలు తీవ్రమైన స్థాయిలో పడిపోవడం గుర్తించబడింది. ఔటర్ రింగ్ రోడ్డు వరకూ 948 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్వహించిన సర్వేలో కేవలం 27 చదరపు కిలోమీటర్లలోనే జలమండలి సూచించిన స్థాయిలో జలాలు ఉన్నాయని మిగతా 921 చదరపు కిలోమీటర్లలో ఈ జలాలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నట్లు నిర్ధారించారు. ఈ పరిణామం నగరంలోని అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతాలైన హైటెక్ సిటీ, మాదాపూర్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లో కూడా తీవ్ర ప్రభావాన్ని చూపింది. జలమండలి చేసిన సర్వేలు ఈ ప్రాంతాల్లో భూగర్భ జలాలు దాదాపు లేనట్టుగా సూచిస్తున్నాయి. ప్రత్యేకంగా ఐకీయ చుట్టూ దాదాపు 5 కిలోమీటర్ల పరిధిలోని ప్రాంతాలలో వర్షపు నీరు ఎక్కడా భూమిలోకి రాకుండా సిమెంట్ పల్లాలు, ఇతర నిర్మాణాలు అడ్డుకుపోతున్నాయని గుర్తించారు. గత ఏడాది కంటే వర్షపాతం ఎక్కువ అయినప్పటికీ అందులోని నీరు ఎక్కువగా గ్రౌండ్‌వాటర్‌కు చేరకుండానే మూసీ నదిలోకి లేదా డ్రైనేజీ ద్వారా వెళ్లిపోతున్నట్లు కనిపిస్తోంది. ఈ పరిస్థితుల వల్ల నగరంలోని ప్రజలు 11,000 ట్యాంకర్లను ప్రతిరోజూ తమ అవసరాల కొరకు బుక్ చేస్తున్నారు. 2024లో నగరంలో 586 వాటర్ ట్యాంకర్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. కానీ ఇప్పుడు 678 వాటర్ ట్యాంకర్లు వినియోగంలో ఉన్నాయి. ఈ పరిస్థితికి పరిష్కారం చూపడానికి జలమండలి 81 వాటర్ ఫిల్లింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసింది. కానీ ఈ డిమాండ్ పెరిగిపోవడంతో జలమండలి మరో 17 కొత్త స్టేషన్లను ప్రారంభించడానికి సిద్ధమైంది. హైదరాబాద్‌లోని అగ్రనగరాలు హైటెక్ సిటీ, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, నిజాంపేట్, మాదాపూర్, ప్రగతి నగర్, మణికొండ, ఎస్సార్ నగర్ ప్రాంతాలు ఇప్పటికే అత్యధికంగా వాటర్ ట్యాంకర్ల డిమాండ్‌ను ఎదుర్కొంటున్నాయి. పలు అపార్ట్మెంట్లలో బోర్లు పని చేయక వాటర్ ట్యాంకర్లపై ఆధారపడే పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితి పర్యావరణ రక్షణకు సంబంధించిన ప్రాముఖ్యతను మరింత పెంచుతుంది. జల వనరులను సురక్షితంగా కాపాడుకోవడం వాటి వినియోగాన్ని సక్రమంగా నిర్వహించడం తద్వారా భవిష్యత్తులో నీటి సమస్యలను నివారించడానికి ప్రజలు , అధికారులు కలిసి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటీవల.. నగరంలో నీటి సమస్య రాకుండా జలమండలి ప్రజలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ప్రారంభించింది. ఇటువంటి చర్యలతో కొంతైనా ఈ సమస్యను అడ్డుకోవచ్చునే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోకుండా వాటి పరిష్కారానికి నూతన మార్గాలను కనుగొనే పనిలో పడింది జలమండలి. దీని కోసం అవగాహన, సంక్షేమ పథకాలు, సాంకేతిక పరిజ్ఞానం, సమగ్ర నీటి సంరక్షణ విధానాలను అనుసరించనుంది.

# సమాజంలో అందరికీ అవకాశాలు కల్పించాలి :సీఎం

**- మానవ జీవన ప్రమాణాలు మెరుగుపడాలి**

**- దేశంలో ఉన్న ఏ వ్యక్తీ పేదరికంలో ఉండకూడదు**

**- దేశంలోనే ఎక్కువ పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ**



**నందిగామ (ప్రశ్న న్యూస్)** భారత మాజీ ప్రధానమంత్రి జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో ఏపీ ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శనివారం జిల్లాలోని ముప్పాళ్లలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటించారు.జిల్లా మంత్రులు,పార్లమెంట్ సభ్యులు, అధికార యంత్రాంగం ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తో కలసి ముప్పాళ్లలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పీ4లో 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కింద ఎంపికైన వారిని సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రజావేదికలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఏపీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అందరి ఆలోచనా విధానంలో మార్పు రావాలని సీఎం చంద్రబాబు సూచించారు. సమాజంలో అందరికీ అవకాశాలు కల్పించాలని సీఎం చంద్రబాబు అన్నారు. మానవ జీవన ప్రమాణాలు మెరుగుపడాలని చెప్పారు. పీ4లో భాగంగా 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కింద.. ఏపీలో 20 లక్షల కుటుంబాలను ఎంపిక చేశామని ప్రకటించారు.దేశంలో ఉన్న ఏ వ్యక్తీ పేదరికంలో ఉండకూడదని అన్నారు. దేశంలోనే ఎక్కువ పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. దీపం-2 కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. 30 ఏళ్ల క్రితమే మహిళల కోసం డ్రాక్రా సంఘాలు తీసుకొచ్చానని గుర్తుచేశారు. ఆర్థికంగా పైకి ఎదిగిన వారు ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయపడాలని పిలుపునిచ్చారు. అందరికీ సమాన అవకాశాల కోసమే పీ4 విధానమని స్పష్టంచేశారు. గతంలో పీ3 విధానం వల్ల రోడ్లను బాగుచేసుకున్నామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి పోయిందని ఆరోపించారు. తమది మానవతా దృక్పథంతో పనిచేసే ప్రభుత్వమని ఉద్ఘాటించారు. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం అందజేస్తామని సీఎం చంద్రబాబు మాటిచ్చారు. జనాభా పెరుగుదల అత్యంత ముఖ్యమని చెప్పారు. దేశంలో ఉన్న ఏ వ్యక్తీ పేదరికంలో ఉండకూడదని తెలిపారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రగామిగా నిలుస్తుందని తెలిపారు. దేశంలో రెండోతరం సంస్కరణలకు శ్రీకారం చుట్టామని అన్నారు. ఏపీ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని చెప్పారు. నాయకుడు దూరదృష్టితో ఆలోచిస్తేనే సమాజం బాగుపడుతుందన్నారు. ఏపీలో సంపద సృష్టించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. సంపద సృష్టించి పేదలకు పంచుతామని అన్నారు. అందరి భవిష్యత్ బాగు కోసమే తమ ఆలోచన అని తెలిపారు. పిల్లలను బాగా చదివిస్తేనే ప్రపంచాన్ని ఏలుతారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అందరి భవిష్యత్ బాగు కోసమే తమ ఆలోచన అని సీఎం చంద్రబాబు తెలిపారు. పిల్లలను బాగా చదివిస్తేనే ప్రపంచాన్ని ఏలుతారని అన్నారు. అప్పట్లో కుటుంబ నియంత్రణ పాటించమన్నామని గుర్తుచేశారు. ఇప్పుడు దేశంలో జనాభా పెరుగుదల అవసరమని తెలిపారు. లేకుంటే భవిష్యత్‌లో వృద్ధుల సంఖ్య పెరిగిపోతుందని చెప్పారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇదే సమస్యగా మారిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు

## గుండ్లపోచంపల్లి, మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో

# హడలెత్తిస్తున్న కుక్కలు

**- రోడ్లపై గుంపులుగా సంచారం - రక్తం రుచిమరిగి.. ప్రజలపై దాడులు**

**- భయాందోళనకు గురవుతున్న జనం - కుక్కల దాడిలో గాయపడ్డ ఐదుగురు**

**- కుక్కల నియంత్రణకు పురపాలక సంఘం అధికారుల చర్యలు శూన్యం**







**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** వార్డుల్లో గ్రామ సింహాలు ఊరికి కాపలా అనే రోజులు పోయాయి. ఒకప్పుడు కొత్తవారు కనిపిస్తే అరిచే గ్రామ సింహాలు నేడు స్థానికులనే హడలెత్తిస్తున్నాయి. రాత్రుల్లో దొంగలను పసిగడతాయనుకుంటే స్థానికంగా ఉండే జనాలు, చిన్నారులు, వాహనదారులతో పాటు మూగజీవాలపై దాడులు చేస్తున్నాయి. గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని ఏ వీధిలో చూసినా, ఏ రోడ్లపై చూసినా.. వీధి కుక్కల సంచారం విపరీతంగా పెరిగింది. ఒకప్పుడు ఒకటి రెండు కుక్కలు కనిపిస్తే... ఇప్పుడు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. పట్టణాలు, గ్రామాల శివారు ప్రాంతాల్లో కోళ్ల వ్యర్థాలు, మటన్ వ్యర్థాలను ఆయా షాప్ నిర్వాహకులు డంప్ చేస్తున్నారు. కుక్కలు వాటిని ఆహారంగా తీసుకొని రక్తం రుచి మరుగుతున్నాయి. గుంపులుగా సంచరిస్తూ కనిపించిన వారినల్లా గాయపరుస్తున్నాయి. ఎక్కువగా పిల్లలు వాటి బారినపడుతున్నారు. కుక్కల నియంత్రణకు పురపాలక శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో బాధితుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా వీధి కుక్కల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబాలు కోరుతున్నాయి.

### కుక్కల దాడిలో గాయపడ్డ ఐదుగురు

గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో శుక్రవారం నలుగురిపై వీధికుక్కలు దాడి చేయగా మరొకరు మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని పాత గ్రామపంచాయతీ వద్ద వీధి కుక్కలు దాడి చేయడంతో మొత్తం ఐదుగురు గాయాలపాలయ్యారు. ఇందులో అధికార పార్టీకి చెందిన మండల అధ్యక్షుడు రమణారెడ్డి సైతం వీధి కుక్కల దాడిలో గాయాలపాలయ్యారు. వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకుని కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని పురపాలక సంఘం ప్రజలు కోరుతున్నారు.



## చదువుతున్న అమ్మాయిలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న హెడ్ మాస్టర్

**-జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము కు పిర్యాదు చేసిన విద్యార్థినులు, తల్లి తండ్రులు**

**-జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసిన విద్యార్థినులు**



జగిత్యాల జిల్లా బ్యూరో(ప్రశ్న న్యూస్) జగిత్యాల రూరల్ ప్రాంతం లోని జడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ స్కూల్ లో చదువుతున్న అమ్మాయిలతో హెడ్ మాస్టర్ గంగా రెడ్డి అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్టు స్కూల్ విద్యార్థినులు, తల్లి తండ్రులు జిల్లా విద్యాధికారి రాము కు పిర్యాదు చేశారని తెలిపారు. జగిత్యాల రూరల్ ప్రాంతం లోని ఒక ప్రభుత్వ స్కూల్ లో చదువుతున్న విద్యార్థినులతో హెడ్ మాస్టర్ గంగా రెడ్డి తన ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నాడని, వేధింపులకు గురి చేస్తున్నాడని జిల్లా విద్యాధికారి రాముకు మొర పెట్టుకోవడం తో జిల్లా విద్యాధికారి స్పందించి నిజా నిజాలు విచారించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసిన విద్యార్థినులు

ప్రభుత్వ స్కూల్ లో చదువుతున్న అమ్మాయిలతో హెడ్ మాస్టర్ అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్టు, స్కూల్ విద్యార్థినులు, తల్లి తండ్రులు జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారని తెలిపారు.

## పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలను త్వరగా పూర్తి చేయాలి: ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని సత్వరం పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టు మొదటి దశను ఈ సంవత్సరం డిసెంబరు నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ మేరకు నీటి పారుదల శాఖ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నార్లాపూర్, ఏదుల జలాశయాల మధ్య ఉన్న రెండో ప్యాకేజీ పనులను వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. కాలువల నిర్మాణ పనులను అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. జలాశయాల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. డిసెంబర్ నాటికి పనులన్నీ పూర్తి చేసి 50 టీఎంసీల నీటిని నిల్వ చేస్తామని ఆయన పేర్కొన్నారు. సబ్ స్టేషన్ల పనుల నిమిత్తం ట్రాన్స్‌కోకు రూ. 262 కోట్లు విడుదల చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. జులై నెలలో పంపుల డ్రై రన్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జూరాల ప్రాజెక్టులో పూడికతీత పనులు చేపట్టాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

## 30 కోట్ల మంది మైనార్టీల పట్ల తమది కపట ప్రేమేనని నిరూపించుకున్న ఎన్నికల గాంధీలు

**- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశంలోని 30 కోట్ల మంది మైనార్టీలపై తమది కపట ప్రేమేనని ఎన్నికల గాంధీలు నిరూపించుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. శనివారం తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడారు. అత్యంత కీలకమైన వక్ఫ్ చట్టసవరణ బిల్లుపై లోక్ సభలో చర్చ సందర్భంగా మాట్లాడకుండా ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఖామోష్ అయ్యారని.. ప్రియాంకా గాంధీ అసలే సభకే హాజరు కాకుండా డుమ్మా కొట్టారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ వక్ఫ్ బిల్లు సందర్భంగా లోక్ సభలో వెన్ను చూపారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలిద్దరికీ మైనార్టీలు, ముస్లింల సంక్షేమం, సమస్యలంటే పట్టవని రూడీ అయ్యిందన్నారు. దేశవ్యాప్తంగా మైనారిటీల హక్కులను కాలరాసే కీలకమైన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడకపోవడం దారుణమన్నారు. అత్యధిక మంది మైనార్టీ ఓటర్లకు ఎంపీగా ఉన్న ప్రియాంకా గాంధీ సభకే హాజరు కాకపోవడం మరింత దారుణమన్నారు. చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతూ తననుతానే రాజ్యాంగ రక్షకుడిగా ప్రచారం చేసుకుంటున్న రాహుల్ గాంధీ లోక్ సభ సాక్షిగా రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుంటే మౌనంగా ఉండటం వెనుక కారణాలమేటో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీకి, ఎన్నికల గాంధీలకు ఓట్ల సమయంలోనే మైనార్టీలు గుర్తుకొస్తారా అని నిలదీశారు. టోపీలు పెట్టుకొని ఓట్లడిగి గద్దెనెక్కిన తర్వాత మైనార్టీలను నిండా ముంచడమే కాంగ్రెస్ నైజమని తేలిపోయిందన్నారు. దేశంలో మైనార్టీల హక్కులను కాపాడాది కాంగ్రెస్ పార్టీయేనని రాహుల్ గాంధీ ప్రగ్భలాలు పలుకుతూ ఉంటారని.. వక్ఫ్ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన ఎటు వెళ్లారు.. ఎందుకు సభలో మైనార్టీల పక్షాన గొంతు విప్పలేదో చెప్పాలన్నారు. ఇద్దరు గాంధీలు లోక్ సభ సభ్యులుగా ఉండి మైనార్టీల తరపున వక్ఫ్ బిల్లుపై మాట్లాడలేదంటే ఇది ముస్లింలను నట్టేట ముంచడం కాదా అని ప్రశ్నించారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ మొదటి నుంచి ఒకే స్టాండ్ తో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల గాంధీల మాదిరి తాము ముస్లింలు, మైనార్టీలకు ద్రోహం చేయలేదన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్టసవరణ బిల్లును రాజ్యసభలో బీఆర్ఎస్ వ్యతిరేకించిందన్నారు. మైనార్టీలకు అండగా నిలవాల్సిన సమయంలో రాహుల్ గాంధీ వెన్ను చూపించారని.. కీలకమైన సమయంలో కాడి పడేసిన ప్రధాన ప్రతిపక్షనేత రేపు మైనార్టీలు, ముస్లింలకు ఎలా అండగా నిలుస్తారని నిలదీశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588